





- వైసీపీ హయాంలో నీరు-చెట్టు పేరిట కుంభకోణం
- ఫోర్జరీ సంతకాలు.. బోగస్ డాక్యుమెంట్లతో బిల్లులు
- రూ.1.35 కోట్ల స్వాహాకు కాంట్రాక్టరు స్కెచ్
- న్యాయస్థానాన్ని సైతం తప్పుదోవ పట్టించిన వైనం
- ఇద్దరు కీలక అధికారుల పాత్రపై అనుమానం

# అవినీతి జలగలు..!




తుగ్గలి మండలం ఉప్పర్లపల్లి గ్రామం సమీపంలోని సుగాలి నాగమ్మ ఫీడర్ ఛానల్ ఇది. ఈ వాగులో గంపెడు మట్టి కూడా తీయలేదు.. నీరు-చెట్టు కింద పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ చేశామంటూ దొంగ డాక్యుమెంట్లు సృష్టించి రూ.9.85 లక్షలు చెల్లించాలని దొంగ బిల్లులు పెట్టారు.

తుగ్గలి మండలం ఉప్పర్లపల్లె గ్రామం సమీపంలో సుగాలి నాగమ్మ ఫీడర్ ఛానల్‌లో అగ్రిమెంట్ నంబరు:2447/2018-19 కింద పూడికతీత పనులు చేశాం. ఎం-బుక్ నంబరు:4048లో ఇంజనీర్లు రికార్డు చేశారు. ఆ పనులకు రూ.9.29 లక్షలు చెల్లించమని ఓ కాంట్రాక్టరు బిల్లు పెట్టారు.

కర్నూలు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా రూ.1.45 కోట్లు చెల్లించాలని 17 పనులకు సంబంధించి బిల్లులు పెట్టడమే కాకుండా.. తన బిల్లులు ఇప్పించమని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ పనులు సదరు కాంట్రాక్టరు చేయలేదని, అగ్రిమెంట్, ఎం-బుక్ రికార్డు సహా దొంగ డాక్యుమెంట్లు, ఫోర్జరీ సంతకాలతో బిల్లులు పెట్టారు. 'ఆ బిల్లులు చెల్లించవద్దు.. ఫోర్జరీ సంతకాలతో దొంగ బిల్లులు పెట్టిన కాంట్రాక్టరుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..' అంటూ ఆ సమయంలో పని చేసిన డీఈఈ, ఏఈఈలు ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం చూస్తే జలవనరుల శాఖలో అవినీతి 'జల'గలు ఏ స్థాయిలో ఉన్నారో తెలుస్తుంది. ఏ ఇద్దరు ఇరిగేషన్ అధికారులు, ఉద్యోగులు కలసినా ఇదే చర్చ. ఈ దొంగ బిల్లులు భాగోతం వెనుక వైసీపీ హయాంలో పని చేస్తూ ఆ పార్టీ రంగు పూసుకున్న ఓ ఈఈ, ఏఈఈ పాత్ర ఉందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

విగతా 7లో..

గోనెగండ్ల మండలం మండలం బైచిగేరి గ్రామ సమీపంలో తుమ్ముల వాగులో అగ్రిమెంట్ నంబరు:22768/2018-19 కింద పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేశాం. ఎం-బుక్ నంబరు:3997లో ఇంజనీర్లు రికార్డు చేశారు. ఆ పనులకు రూ.6.90 లక్షలు చెల్లించాలంటూ అదే కాంట్రాక్టరు మరో బిల్లు పెట్టారు. గోనెగండ్ల మండలంలో ఆ గ్రామం లేదు. ఆదోని మండలంలో ఉన్నా.. ఆ పల్లెలో తుమ్ములవాగు లేదని బైచిగేరి గ్రామస్థులు పేర్కొన్నారు.



జలవనరుల శాఖ కర్నూలు సర్కిల్ కార్యాలయం

జిల్లా జలవనరుల శాఖ కర్నూలు సర్కిల్ పరిధిలో 2014 నుంచి 2019 వరకు ఐదేళ్లలో నీరు-చెట్టు కింద రూ.1,585 కోట్లకు ఒప్పందం (అగ్రిమెంట్) జరిగితే.. రూ.580.37 కోట్లు ఖర్చు చేసినట్లు రికార్డుల ద్వారా తెలుస్తుంది. ఆ సర్కిల్ పరిధిలో చిన్నతరహా నీటిపారుదల (ఎంఐ) కర్నూలు డివిజన్‌లో 370.36 కోట్లకు అగ్రిమెంట్ చేస్తే రూ.177 కోట్లు ఖర్చు చేశారని సమాచారం. మైనర్ ఇరిగేషన్ సబ్ డోన్ డివిజన్ పరిధిలో 731 పనులకు రూ.52.37 కోట్లు, కర్నూలు సబ్ డివిజన్ పరిధిలో 720 పనులకు రూ.20.66 కోట్లు, ఆదోని సబ్ డివిజన్ పరిధిలో 202 పనులకు రూ.20.67 కోట్లు, పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో 301 పనులకు రూ.20.67 కోట్లు, ఎస్ఐ సబ్ డివిజన్ పరిధిలో 131 పనులకు రూ.8.78 కోట్లు కలిపి 2,085 పనులకు రూ.123.16 కోట్లు బిల్లులు చెల్లించినట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది. ఇందులో 2014 నుంచి 2019 వరకు రూ.71.32 కోట్లు చెల్లింపులు చేస్తే.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై వరకు రూ.23.29 కోట్లు, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో రూ.28.54 కోట్లు బిల్లులు చెల్లించినట్లు తెలుస్తోంది. అంటే కేవలం ఆరు నెలల్లోనే రూ.51.83 కోట్లు చెల్లించినట్లు సమాచారం. ఆ సమయంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పని చేసిన ఇంజనీర్లే ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం పడిపోయి.. టీడీపీ కూటమి ప్రభుత్వం రావడంతో ఎలాగు బదిలీలు తప్పవని గుర్తించిన అవినీతి ఇంజనీర్లు కొందరు ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా బిల్లులు చెల్లింపు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదే అవకాశంగా తీసుకుని వైసీపీ ముఖ్య నాయకుల అండదండలు కలిగిన కాంట్రాక్టర్లు పెట్టిన దొంగ బిల్లులకు కూడా పేమెంట్ చేశారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.



చెన్నంపల్లె గ్రామం

## న్యూస్ బాక్స్

### సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన వేరుశనగ విత్తనాలను 40 శాతం సబ్సిడీపై అందించనున్నట్లు ఏపీ సీడ్స్ మేనేజర్ ధనలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లాకు 4,800లు, నంద్యాల జిల్లాకు 9000 క్వింటాళ్ల కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందులో నంద్యాల జిల్లాలో డోన్ నియోజక వర్గానికి అధికంగా, కర్నూలు జిల్లాలో ఎమ్మిగ నూరు, ఆలూరు, ఆదోని నియోజకవర్గాలకు విత్తనాలను అందించేందుకు నిర్ణయించినట్లు తెలి పారు. వేరుశనగ విత్తనాల పూర్తి ధర కిలోపై రూ.96 కాగా, 40 శాతం సబ్సిడీ పోనూ మిగిలిన మొత్తం రూ.57.60పైసలు రైతులు చెల్లిం చాలన్నారు. త్వరలోనే వేరుశనగ విత్తనాలను గ్రామ, రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అందు బాటులో ఉంచుతామని, రైతులు తమ పేర్లను కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### గడువు పొడిగింపు

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజుల గడువును పాఠ శాల విద్యాశాఖ పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శామ్యూల్ పాల్ మంగళ వారం తెలిపారు. గతంలో ప్రకటించిన గడువు ప్రకారం అపరాధ రుసుం లేకుండా అక్టోబరు 28 నాటికి ఫీజులు చెల్లించాల్సి ఉండేదని, అయితే, ఆ గడు వును ఈ నెల 18వరకు పెంచుతూ ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. రూ.50 అపరాధం రుసుంతో ఈ నెల 25 వరకు, రూ.200 అపరాధం రుసుంతో డిసెంబరు 3వరకు, రూ.500 అపరాధ రుసుంతో డిసెంబరు 10 వరకు చెల్లించవచ్చునని డీఈవో వెల్లడించారు.

### మార్చి 31లోపు దరఖాస్తు చేసుకోవచ్చు

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అర్హత కలిగిన తెల్ల రేషన్ కార్డుదారులు దీపం-2 పథకం కింద మొదటి ఉచిత సిలిండర్‌ను మార్చి 31, 2025లోపు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రఘువీరా తెలిపారు. అర్హత ఉండి పథకం వర్తించకపోతే ప్రజా ఫిర్యాదుల విభాగం నెంబరు 1967కు ఫిర్యాదు చేసినా అభ్యర్థనను పరిశీలించి అర్హులని తేలితే వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# యురేనియం తవ్వకాలు జరగనివ్వం

- ప్రజా శ్రేయేస్సే టీడీపీ ధ్యేయం
  చంద్రబాబు హామీని ప్రజలకు చెప్పడానికే వచ్చాం
- అపోహలు నమ్మకండి.. అండగా ఉంటాం
- బురదజల్లే రాజకీయాలు వైసీపీవి :
  టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పి. తిక్కారెడ్డి

దేవనకొండ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు పరిధిలో యురేనియం తవ్వకాలు జరగనివ్వమని, నిలిపేస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, పత్తికొండ, కోడుమూరు ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. వీరు కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు పరిధిలోని కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, సమీప గ్రామాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ మండలంలో యురేనియం తవ్వకాల పనులు జరగవని, దాని గురించి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. గత వారం రోజులుగా ప్రజలు భయాందోళనలతో రోడ్ల దిగ్బంధనం వంటి కార్యక్రమాలు చేయడంతో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇక్కడికి తాము వచ్చామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి యురేనియం తవ్వకాలు జరపకుండా చూస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, యురేనియం సమస్య రాకుండా చూస్తామని అన్నారు. గతంలో ఫ్యాక్షన్ ప్రభావంతో ప్రజల జీవితాలు అతలాకుతలమయ్యాయని, ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్న తరుణంలో యురేనియం తవ్వకాలు జరుగుతున్నాయని వైసీపీ ఎమ్మెల్యే టీడీపీపై బురద జల్లుతు న్నారని, ఆయన మాటలు నమ్మవద్దని అన్నారు. మండలంలో 20 వేల ఎకరాలకు హంద్రీనీవా ద్వారా నీరిచ్చిన ఘనత టీడీపీదని, గత ఐదేళ్లలో కనీసం హంద్రీ నీవాను పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. 2022లో వైసీపీ తవ్వకాలకు అనుమ తులు ఇచ్చి, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, సర్పంచ్ చెన్నమ నాయుడు తీర్మానాలు ఇచ్చినట్లు అసత్య ఆరోపణలు చేశారని, వాస్తవాలు తెలుసు కోకుండా ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడటం తగదన్నారు. ప్రతి గ్రామం నుండి ఇద్దరు వ్యక్తులను తీసుకెళ్లి సీఎం చంద్రబాబుతో మాట్లాడించి తవ్వకాలపై అపోహలను తొలగిస్తామన్నారు. పర్యావ రణానికి, ప్రజల ఆరోగ్యానికి హానీ చేసే యురేనియం తవ్వకాలను జరపనివ్వమని వారు తెలిపారు. కోడుమూరు టీడీపీ నాయ కులు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, బడిగింజల రంగన్న, సుభాన్, జనసేన వెంకప్ప , బిజెపి గోవర్ధన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### బోర్లు వేయడం లేదు



కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో యురేనియం కోసం బోర్లు వేయడం లేదు. ప్రజలు భయపడనవసరం లేదు. సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి యురేనియం పనులు జరపకుండా చూస్తాం. మండల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం.

-వీరభద్రగౌడ్, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి

### అభివృద్ధి చేయకపోగా నిందలు వేస్తున్నారు



గత ఐదేళ్ల అధికారంలో ఉండి అభివృద్ధి చేయకపోగా ఇప్పుడు యురేనియం తవ్వకాలంటూ ప్రజలను వైసీపీ భయంభ్రాంతులకు గురి చేస్తున్నది. ఈ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు జరగవు. ప్రజలు భయం వీడి ప్రశాంతంగా ఉండాలి.

-బొగ్గుల దస్తగిరి, ఎమ్మెల్యే కోడుమూరు

### అనుమతి ఇచ్చింది వైసీపీ.. నిందలు టీడీపీ మీద



తమ పాలనలో యురేనియం తవ్వకాలకు వైసీపీ అనుమతి ఇచ్చింది. నిందలు మాత్రం టీడీపీ ప్రభుత్వం మీద వేస్తున్నారు. ఇది తగదు. సీఎం చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి యురేనియం తవ్వకాలు జరపకుండా చూస్తాం.

కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

### తవ్వకాలను అడ్డుకుంటాం



వైసీపీ ప్రభుత్వంలో యురేనియం బోర్లు వేసి టీడీపీపై నిందలు మోపడం తగదు. ఈ ప్రాంతంలో తవ్వకాలు జరపకుండా కలెక్టర్‌తో మాట్లాడాం. ప్రజలకు అండగా ఉంటాం. యురేనియం వల్ల వేలాది ఎకరాలు నాశనం అవుతాయని, ఊళ్లకు ఊళ్లు నాశనం అవుతాయని ప్రచారం నమ్మకండి. తవ్వకాలు జరిపేందుకు ఎవ్వరూరారు. భయపడకండి.

- కేఈ శ్యాంబాబు పత్తికొండ ఎమ్మెల్యే

అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలి 7
ఎంపీడీవోల శిక్షణలో జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి



నేడు కప్పట్రాలలో వామపక్ష పార్టీల పర్యటన 6
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

జైలుకు వెళ్లాల్సి వస్తుంది..జాగ్రత్త 6



# విలీనం లేదిక..!

- గత ప్రభుత్వ తప్పిదాలకు స్వస్తి
- విద్యావ్యవస్థను నాశనం చేసిన 'వైసీపీ'
- గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు
- జీఓ నంబర్ 117 రద్దుకు నిర్ణయం
- ఉపాధ్యాయవర్గాల్లో హర్షాతిరేకాలు



గత వైసీపీ హయాంలో పాఠశాల విద్యలో తలదూర్చిన వైసీపీ ప్రభుత్వం అసంబద్ధ నిర్ణయాలతో అప్రతిష్టను మూటగట్టుకుంది. లెక్కలేనన్ని తప్పిదాలతో ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకతను కొనితెచ్చుకుంది. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ గత వైసీపీ తప్పిదాలను సరిచేస్తూ నిర్ణయాలను తీసుకుంటోంది. అందులో ప్రధానంగా జీఓ నంబర్ 117. వైసీపీ హయాంలో పాఠశాల విద్యలో అల్లకల్లోలం సృష్టించిన ఆ జీఓను వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తరగతుల విలీనం, ఉపాధ్యాయుల సర్దుబాటు, ఉపాధ్యాయులకు వారానికి 42 పీరియడ్ల బోధన, ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక ఉపాధ్యాయుడు వంటి నిర్ణయాలను కూటమి ప్రభుత్వం సవరించబోతోంది.

వివరాలు 6లో..




నందీశ్వరుడికి పూజలు

# శ్రీగిరిపై కార్తీక శోభ

శ్రీశైలం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల మహాక్షేత్రంలో కార్తీకమాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని క్షేత్రానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయ ఉత్తర మాడవీధి ప్రాంగణం వద్ద, దేవాలయం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద పెద్ద ఎత్తున్న దీపా రాధనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సా యంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపం వేడుక నిర్వహించారు. ఇదిలా ఉండగా నిత్య కళారాధనలో సాయంత్రం కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



స్వామి దర్శనానికి భక్తుల రద్దీ





# జైలుకు వెళ్లాల్సి వస్తుంది..జాగ్రత్త

- అమ్మను రోడ్డుపై ఎలా వదిలేస్తారు? ● కొడుకు, కూతుళ్లను ప్రశ్నించిన ఆర్డీవో భరత్‌నాయక్ ● ఆలోచించుకోడానికి మూడురోజుల గడువు ● బాధ్యత తీసుకోకుంటే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరిక



కుమారుడు, కోడలిని విచారిస్తున్న ఆర్డీవో

పత్తికొండ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కని, పెంచి పెద్ద చేసిన అమ్మను రోడ్డుపై ఎలా వదిలేస్తారు? సీనియర్ సిటిజన్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద జైలుకు వెళ్లాల్సి వస్తుంది.. జాగ్రత్త అని వృద్ధురాలు తిరుపతమ్మ కేసు విచారణలో ఆర్డీవో భరత్‌నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి బాధ్యతను తీసుకునేందుకు వృద్ధురాలు తిరుపతమ్మ కుమారుడు, కూతుర్లు నిరాకరించడంతో సోమవారం వారిపై సుమోటో కింద సీఐ జయన్న సీనియర్ సిటిజన్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన విషయం విదితమే. కేసు విచారణకు సీఐ మంగళవారం కూతుళ్లు, కుమారున్ని ఆర్డీవో భరత్‌నాయక్ ముందు హాజరుపరిచారు. తల్లిని పోషించడం బిడ్డల బాధ్యత అని.. ఇలా రోడ్డుపై వదిలేయం సరికాదని ఆర్డీవో అన్నారు. తల్లి బాధ్యతపై మరోసారి ఆలోచించుకునేందుకు మూడురోజులు గడువు ఇస్తున్నామని, మీ నిర్ణయంలో మార్పులేకపోతే చట్టపరంగా చర్యలకు సిద్ధం కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ కేసులో జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఆయన అన్నారు.

# విలీనం లేదిక..!

నంద్యాల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి పల్లెలో 3కి.మీ పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాలలు, 5కి.మీ పరిధిలో ఉన్నత పాఠశాలలు గతం నుంచి నడుస్తున్నాయి. కానీ విద్యాసంస్కరణల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.117తో ప్రాథమిక విద్య నిట్టనిలువునా చీలిపోయింది. ప్రాథమిక పాఠశాలల భవితవ్యానికి జీవో 117గొడ్డలిపెట్టుగా మారింది. విద్యాకమిషన్ లేకుండా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కూడా సబ్జెక్ట్ నిపుణుల బోధన ఉండాలని ఆంగ్ల విద్యను బలోపేతం చేయాలని విలీన విధానాన్ని తీసుకొచ్చారు. కిలోమీటర్ పరిధిలో ఉన్నత పాఠశాలల్లో 3, 4, 5 తరగతులు విలీనం చేశారు. అక్కడి నుంచే ప్రాథమిక విద్య విచ్ఛిన్నం ప్రారంభించారు. ఈ ప్రక్రియను నిరసిస్తూ పలు ప్రాంతాల్లో తల్లిదండ్రులు ధర్నాలు, నిరసనలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. ప్రజాప్రతినిధుల పలుకుబడితో కొన్నిచోట్ల మాత్రం విలీనం ఆగింది తప్ప ప్రతిచోటా అమల్లోకి వచ్చింది. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఉపాధ్యాయులు బోధించడంతో విద్యాలక్ష్యాలు ఆశించిన స్థాయిలో సాధించలేకపోవడం గమనార్హం. దీంతో గ్రామం నుంచి విద్యార్థులు వేరే గ్రామాలకు వెళ్లి చదవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా డ్రాపౌట్స్ పెరిగింది. క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపడం పెరిగింది.

తగిన కార్యాచరణ లేకుండా పర్యవసానాలు ఆలోచించకుండా గత ప్రభుత్వం 117జీవో తెచ్చి 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్లతో బోధన చేయించడం మొదలు పట్టింది. 3, 4, 5 తరగతులను కిలోమీటర్ దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసింది. ఈ నిర్ణయం విపరీత పరిణామాలకు దారి తీస్తుందని ఉపాధ్యాయ సంఘాలు ఎంత చెప్పినా వైసీపీ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. చివరకు ప్రాథమిక బడుల ఉనికికే ముప్పు తెచ్చింది. దీని వల్ల 198పాఠశాలలు విలీనమయ్యాయి. ఈ క్రమంలో పలు సమస్యలు ఉత్పన్నమయ్యాయి. నిబంధనల ప్రకారం ప్రతి తరగతికి ఒక గది ఉండాలి. ప్రతి సబ్జెక్ట్‌కు ఒక టీచర్ ఉండాలి. ఈ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో గదుల్లేక చాలాచోట్ల వరండాల్లో, చెట్లకింద పిల్లలను కూర్చోబెట్టారు. కొన్నిచోట్ల ఒకే గదిలో రెండేసి తరగతులను కూడా నిర్వహించారు. 2022లో విలీనం ఏర్పడితే 2023 విద్యాసంవత్సరం చివరలో పదోన్నతులు కల్పించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. ఈ విధంగా ఒక బ్యాచ్ విద్యార్థులకు సరైన బోధన లభించలేదని చెప్పవచ్చు.

ఈ జీవోతో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గింది. దూరంగా ఉన్న ఉన్నత పాఠశాలలకు పిల్లల్ని పంపేందుకు చాలామంది తల్లిదండ్రులు ఇష్టపడలేదు. దీంతో ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గుచూపారు. అలా ఏటా 17శాతం మేర ప్రవేశాలు తగ్గినట్లు విద్యాశాఖ వర్గాలే చెబుతున్నాయి.

### 178 ఏకోపాధ్యాయ పాఠశాలలు

దీంతో ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిలో తేడా వచ్చింది. నిబంధనల ప్రకారం 20 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. విద్యార్థుల సంఖ్య తగ్గడంతో ఎక్కువ మంది ఉన్న చోటకు టీచర్లను బదిలీ చేశారు. ఈ క్రమంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగాయి. జిల్లా వ్యాప్తంగా 178 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి.

### ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



ప్రాథమిక పాఠశాలల విలీనం రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. ప్రాథమిక పాఠశాలలకు ప్రాణం పోసినట్లయింది. ప్రతి కిలోమీటర్ పరిధిలో ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు నడిచేలా చర్యలు తీసుకోవాలి.

- కె.వి. శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపీటీఎఫ్, నంద్యాల

### ప్రాథమిక పాఠశాలలకు పునరుజ్జీవం



117జీవో ప్రాథమిక పాఠశాలల అభ్యున్నతికి గొడ్డలిపెట్టుగా మారింది. ఎన్నికల ముందు కూటమి 117జీవోను రద్దు చేస్తామని వాగ్దానం చేసింది. దీనికి కట్టుబడి జీవో రద్దుకు ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం. దీని వల్ల ప్రాథమిక పాఠశాలలకు పునరుజ్జీవం వచ్చింది.

-సోమేశుల చంద్రశేఖర్, రాష్ట్ర నాయకుడు ఎస్టీయూ, నంద్యాల



ఊరు పేరు

రాచెర్ల గ్రామం వ్యూ

# ఆ గ్రామంలో అందరూ కంబగిరిస్వాములే..!

- ఇంటి ఇలవేల్పు పేరు పెట్టడం అక్కడి ఆచారం
- ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురికీ అదే నామకరణం
- ఒకరిని పిలిస్తే మరొకరు పలుకుతున్న వైనం

ప్యాపిలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆ గ్రామంలో అందరూ కంబగిరిస్వాములే. అక్కడ కంబగిరిస్వామి అని పిలిస్తే ఒక్కరు కాదు.. అందరూ పలుకుతారు. అవుకు మండలం ఎర్రమల లక్ష్మీకంబగిరి స్వామి పుణ్యక్షేత్రం ప్యాపిలి మండలంలోని కొండమీది గ్రామాలకు కిలోమీటరు దూరంలో ఉంది. కంబగిరిస్వామిని ఆ గ్రామాల ప్రజలు ఇలవేల్పుగా కొలుస్తారు. ప్రతి ఇంట్లో మగ సంతానానికి కంబగిరి పేరు పెట్టడం అనాదిగా వస్తున్న ఆచారం.

### ప్రతి ఇంట్లో కంబగిరిస్వాములే..

మండలంలో రాచర్ల, నేరేడుచెర్ల, భోంచెర్వుపల్లి గ్రామాలు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో దాదాపు 1000 నుంచి 1500 కుటుంబాలు ఉన్నాయి. ఆ గ్రామాల్లో దాదాపు అన్ని కుటుంబాల వారు కంబగిరి స్వామిని ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారు. ప్రతి ఇంట్లో ఇంటి దేవుడి పేరు ఒక్కరికైనా పెట్టడం ఆచారం. మరికొన్ని కుటుంబాల్లో ఇద్దరు, ముగ్గరికి కూడా కంబరిస్వామి పేర్లు ఉండటం విశేషం.



### తిరుణాల వస్తే ఎంత మంది కంబగిరిస్వాములు వస్తారో..

ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఎర్రమల కంబగిరి స్వామి తిరుణాల ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలకు మండలంలోని భక్తులతోపాటు హైదరాబాదు, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. వారిలో అధికంగా కంబగిరిస్వామి పేరున్న వారే ఉంటారు. తిరుణాల్లో ఎక్కడ చూసినా కంబగిరి పేర్లు వినపడుతుంటాయి.

### మా కుటుంబంలో 15 మంది కంబగిరిస్వాములు ఉన్నారు



మా నాన్న వాళ్లు ఐదుగురు అన్నదమ్ములు. వారందరికీ 15 మంది మగ సంతానం. కంబగిరి స్వామి ఇంటి ఇలవేల్పు కావడంతో అందిరికీ అదే నామకరణం చేశారు. దీంతో ఇంట్లో అందరూ కంబగిరిస్వాములే ఉన్నందున పెద్దలు మమ్మల్ని మారుపేర్లతో పిలుస్తుంటారు. ఊర్లో కూడా అలానే పిలుస్తారు.

-కంబగిరిస్వామిరెడ్డి, రాచెర్ల గ్రామం, ప్యాపిలి మండలం

### బడిలో 80శాతం విద్యార్థుల పేర్లు కంబగిరిస్వాములే..



రాచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాదాపు 400 మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో రాచర్ల, భోంచెర్వుపల్లి, నేరేడుచెర్ల గ్రామాలకు చెందిన విద్యార్థులే ఉన్నారు. 80 శాతం మంది కంబగిరిస్వామి పేర్లు ఉన్న విద్యార్థులు ఉన్నారు. ఒక విద్యార్థిని పిలిస్తే అందరూ పలుకుతారు. దీంతో ఒక్కోసారి ఇబ్బందిగా మారుతుంది.- శేషయ్య, ఉపాధ్యాయుడు, రాచర్ల హైస్కూల్ ప్యాపిలి మండలం

# మార్కెట్ కళకళ

**ఎండు మిరప, వాము, ఉల్లి ధరలు పైపైకి..**

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డు మంగళవారం వివిధ పంట ఉత్పత్తుల విక్రయాలతో కళకళలాడింది. పంట ఉత్పత్తులు విక్రయానికి తెచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రులు నిమ్మల రామానాయుడు, టీజీ భరత్ యార్డులో పర్యటించి రైతులకు మద్దతు ధర అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో వివిధ పంట ఉత్పత్తులకు మద్దతు ధర అందేలా వారు తీసుకున్న చర్యలు సత్ఫలితాలిచ్చాయి. ఉల్లిగడ్డలు 6,879 క్వింటాళ్లు విక్రయానికి రాగా గరిష్ఠ ధర రూ.4,669లు, మధ్యస్థ ధర రూ.3,898, కనిష్ట ధర రూ.644లు రైతులకు అందినట్లు సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి తెలిపారు. అదేవిధంగా వాము ధర కూడా ఆశాజనకంగా ఉంది. 148 క్వింటాళ్ల వాము విక్రయానికి వచ్చింది. గరిష్ఠ ధర రూ.20,960లు, మధ్యస్థ ధర రూ.20,860, కనిష్ఠ ధర రూ.12,269లు దక్కింది. మొక్కజొన్నలకు క్వింటానికి గరిష్ఠంగా రూ.2,271, మధ్యస్థ ధర రూ.2,189, కనిష్ఠ ధర రూ.1,869 పలికింది. ఎండుమిరపకు గరిష్ఠ ధర రూ.12,345, మధ్యస్థ ధర రూ.5,711, కనిష్ఠ ధర రూ.1,039గా నిర్ణయించారు. కొర్రలకు గరిష్ఠ ధర రూ.3,491, మధ్యస్థ ధర రూ.2,871, కనిష్ఠ ధర రూ.589కు టెండర్ ఖరారైంది. మినుములకు గరిష్ఠ ధర రూ.7,739, మధ్యస్థ ధర రూ.7,396, కనిష్ఠ ధర రూ.1,300 రైతులకు దక్కింది. సజ్జలు గరిష్ఠ, మధ్యస్థ ధరలు రూ.2,191, రూ.2,159కు, కనిష్ఠ రూ.1,969 పలికింది. సోయాబీన్స్ గరిష్ఠ ధర రూ.4,191, మధ్యస్థ ధర రూ.4,191, కనిష్ఠ ధర రూ.4,079 రైతులకు దక్కిందని సెక్రెటరీ జయలక్ష్మి తెలిపారు.



కర్నూలు యార్డులో పోటెత్తిన ఉల్లి

# ప్రకృతి విపత్తులపై అవగాహన

**కొత్తకోటలో ఎన్‌డీఆర్ బృందం**



ఈతరాని వారికి అవగాహన కల్పించిన ఎన్‌డీఆర్ బృందం

సి.బెళగల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి విపత్తులపై ఎన్‌డీఆర్ బృందం కొత్తకోట గ్రామ టీడీపీ యువ నాయకుడు హరి అధ్యక్షతన గ్రామస్తులకు, 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథార్టీ ఆఫీసర్ అనుపమ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు అనుకోకుండా వస్తాయని, మనుషులు ప్రాణాపాయస్థితిలో ఉన్నప్పుడు ఎన్‌డీఆర్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ బలగాలు అక్కడికి చేరుకోడానికి సమయం పడుతుంది కాబట్టి ఆ లోగా ఎవరిని వారు కాపాడుకోడానికి, ఇతరులను రక్షించడానికి తగిన అవగాహన ఉండాలని అన్నారు. అందుకే ఎన్‌డీఆర్ బలగాలు రాష్ట్రంలోనే తుంగభద్రనది తీర గ్రామాలైన కొత్తకోట పంచాయతీని ఎంపిక చేసుకుని కొత్తకోట గ్రామస్తులకు విద్యార్థులకు అవగాహన సదస్సు రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తం, ఎన్‌డీఆర్ ఇన్‌స్పెక్టర్ గోరికుమార్ సిబ్బంది, ఫైర్‌సీఐ మహబుబ్‌దౌలత్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓర్వకల్లు పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు

**కలెక్టర్ పి. రంజిత్ బాషా**



ఏపీఐఐసీ భూముల సర్వేపటాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

ఓర్వకల్లు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు పారిశ్రామికవాడ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. మంగళవారం ఓర్వకల్లులోని తహసీల్దార్ కార్యాలయంలో ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధిపై ఏపీఐఐసీ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మెగా ఇండస్ట్రియల్ హబ్ కోసం ఏపీఐఐసీ భూముల్లో జరుగుతున్న మౌలిక వసతుల పనులను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ గది, ఉప తహసీల్దార్, సర్వేయర్, మీటింగ్ హాళ్లను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జైరాజ్ ఇస్పాత్ పరిశ్రమను పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు పారిశ్రామికవాడకు నీరు సరఫరా చేసేందుకు ఏర్పాటు చేస్తున్న పైపులైన్ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు. పారిశ్రామికవాడ భూముల్లో జరుగుతున్న ఇంటర్నల్ రోడ్ల పనులు మూడు నెలల్లో పూర్తి కావాలని ఆదేశించారు.

### తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కుల ధృవీకరణ పత్రాల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను గడువులోపు నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. కొత్తగా ఓటర్ల నమోదుకు ఇప్పటి వరకు ఏమైనా దరఖాస్తులు వచ్చాయా? అని కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, పరిశ్రమల శాఖ ఇన్‌చార్జి జీఎం అరుణ, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యాసాగర్, ఈవోఆర్డీ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# మంత్రాలయం మఠానికి రూ.10 లక్షలు విరాళం

మంత్రాలయం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి శ్రీమఠం అభివృద్ధి పనులకు చికాగో దేశానికి చెందిన సురేష్, కుటుంబ సభ్యులు రూ.9 లక్షలు, శాశ్వత సేవకు రూ. లక్ష విరాళంగా ఇచ్చినట్లు ఏఏవో మాధవశెట్టి, మేనేజరు వెంకటేష్ జోషి తెలిపారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని రూ.10 లక్షలు చెక్కును విరాళం ఇచ్చినట్లు వెల్లడించారు. దాత కుటుంబానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు రాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల,పుష్ప, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనంతపురాణిక్, దత్తు స్వామి, నరసింహ దేశాయ్, శ్రీపాద ఆచార్యులు పాల్గొన్నారు.

# యురేనియం తవ్వకాలు ఆపాల్సిందే

- అందాకా పోరాటమే ● నేడు కప్పట్రాలలో వామపక్ష పార్టీల పర్యటన ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ




మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

కర్నూలు, న్యూసిటీ, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని దేవనకొండ మండలం కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో తలపెట్టిన యురేనియం తవ్వకాలను ప్రభుత్వం ఆపాల్సిందేనని, అంత వరకు పోరాటం చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. మంగళవారం సీఆర్ భవన్‌లో జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా కప్పట్రాళ్ల చుట్టుపక్కల 15 గ్రామాల ప్రజలు నిత్యం రోడ్డు మీద ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. గతంలో పులివెందుల, ఆళ్లగడ్డలలో యురేనియం తవ్వకాలను అడ్డుకునేందుకు టీడీపీ నాయకులతో కలిసి సీపీఐ ఆందోళన చేసిందని ఆయన గుర్తు చేశారు. అదే టీడీపీ ఇప్పుడు అధికారంలో ఉన్నదని, యురేనియం తవ్వకాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బుధవారం సీపీఎం కేంద్రకమిటీ సభ్యుడు ఎం.ఎ. గఫూర్‌తో కలిసి సీపీఐ నాయకులం కప్పట్రాళ్ల గ్రామాన్ని సందర్శిస్తామని అన్నారు. ప్రజల ఆరోగ్యంతో, పర్యావరణంతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై అధిక భారాలు మోపుతున్నదని అన్నారు. ఎన్నికల ముందు కరెంటు చార్జీలు పెంచమని చెప్పిన టీడీపీ అధికారంలోకి రాగానే ప్రైవేట్ కంపెనీ హిందూజకు 1200 కోట్లు కట్టబెట్టిందని విమర్శించారు. కరెంటును ప్రైవేట్‌పరం చేసేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని చెబుతున్న కూటమి ప్రజాప్రతినిధులకు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసా? అని ప్రశ్నించారు. పోలీసు శాఖలో జరిగిన బదిలీల్లో రూ. లక్షల్లో చేతులు మారాయన్నారు. కేవలం గోదావరి జిల్లాలో ఒక్క డీఎస్పీ బదిలీ కోసం రూ.50 లక్షలు ఇచ్చినట్లు తెలిసిందన్నారు. ఈ సమావేశంలో రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కే. జగన్నాథం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప, నగర కార్యదర్శి పి. రామక్రిష్ణారెడ్డి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన మల్లెల రాజశేఖర్



చంద్రబాబు నాయుడుకు పూల మొక్కను అందజేస్తున్న టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్

**ఓర్వకల్లు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** సీఎం నారా చంద్రబాబు నాయుడును టీటీడీ పాలకమండలి సభ్యుడు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మంగళవారం విజయవాడలో కలిశారు. అదేవిధంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కూడా మర్యాద పూర్వకంగా కలిశారు. టీటీడీ బోర్డులో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపి వారిని సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను టీటీడీ నూతన పాలక మండలి సభ్యులు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చంద్రబాబు తనకు సూచించినట్లు మల్లెల రాజశేఖర్ తెలిపారు. ఈయన వెంట టీడీపీ మైనార్టీ సెల్ నాయకుడు మహబూబ్ బాషా ఉన్నారు.

## విద్యార్థుల పోరుబాట

**కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. అలాగే విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.3,480 కోట్లు ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కేవీఆర్ జూనియర్ కళాశాలకు, హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని తెలిపారు. అనంతరం డీఆర్వో నారాయణమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా, నగర కార్యదర్శి సాయి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# అవినీతి జలగలు..!

(5వ పేజీ తరువాయి)

**వైసీపీ హయాంలో నీరు-చెట్టు పేరిట కుంభకోణం**

**ఫోర్జరీ సంతకాలు.. బోగస్ డాక్యుమెంట్లతో బిల్లులు**

**రూ.1.35 కోట్ల స్వాహాకు కాంట్రాక్టరు స్కెచ్**

**ఇద్దరు కీలక అధికారుల పాత్రపై అనుమానం**

### అవి దొంగ బిల్లులు.. చెల్లింపులు వద్దు

పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలానికి చెందిన ఓ కాంట్రాక్టరు నీరు-చెట్టు కింద తుగ్గలి, గోనెగండ్ల, ఆస్పరి, ఆదోని మండలాల్లో వివిధ అగ్రిమెంట్ల కింద 17 పనులు చేపట్టి సమీప గ్రామాల్లోని వాగులు, వంకల్లో పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేశాడు. అందుకు సంబంధించి రూ.1.45 కోట్లు బిల్లులు చెల్లించాలని మైనర్ ఇరిగేషన్ కర్నూలు డివిజన్ ఈఈ కార్యాలయంలో బిల్లులు పెట్టాడు. అంతటితో ఆగకుండా నాకు బిల్లులు ఇప్పించాలని మూడు విడతల్లో హైకోర్టును ఆశ్రయించాచడంతో రిట్ పిటిషన్ (డబ్ల్యూపీ) న్యాయస్థానంలో నమోదైంది. ఆ కేసులో చూపిన పనుల పూర్తి వివరాలు ఇవ్వమని పబ్లిక్ ప్లీడర్ (పీపీ) నుంచి సంబంధిత ఇంజనీర్లకు సమాచారం వచ్చింది. డబ్ల్యూపీలో చూపిన పనుల వివరాలు చూసిన ఇంజనీర్లకు ఒక్కసారిగా గుండె ఆగినంత పనైంది. ఎందుకంటే ఆ పనులు తాము చేయించలేదని, తమకు తెలియకుండా అగ్రిమెంట్ ఎలా చేశారు..? ఎం-బుక్ ఎవరు రికార్డు చేశారు..? అని సమగ్రంగా పరిశీలిస్తే.. ఫోర్జరీ సంతకాలు, దొంగ డాక్యుమెంట్లతో బిల్లులు పెట్టినట్లు గుర్తించారు. దొంగ బిల్లులతో ప్రజాధనం స్వాహాకు పక్కాగా స్కెచ్ వేశారని, ఎక్కడా తమ మెడకు చుట్టుకుంటుందోనని భయపడిన గతంలో పని చేసిన డీఈఈ, ఏఈఈలు.. ఆ కాంట్రాక్టరు బిల్లులు పెట్టిన రూ.1.45 కోట్లు విలువైన 17 పనుల్లో గంపెడు మట్టి కూడా తీయలేదు. దొంగ డాక్యుమెంట్లు ఫోర్జరీ సంతకాలతో బిల్లులు పెట్టారు. 'ఆ బిల్లులకు పేమెంట్ చేయవద్దు.. దొంగ బిల్లులు పెట్టి ప్రభుత్వ ఖజానాను దోచుకోవడానికి ప్రయత్నించిన సదరు కాంట్రాక్టరుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని' కోరుతూ మైనర్ ఇరిగేషన్ కర్నూలు డివిజన్ ఈఈ సహా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే.. ఆ ఫిర్యాదు ఆధారంగా ఫోర్జరీ సంతకాలు, బోగస్ డాక్యుమెంట్లతో బిల్లులు పెట్టిన కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జలవనరుల శాఖ ఎస్ఈ, ప్రాజెక్టు సీఈలకు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. అవినీతి భాగోతం వెలుగులోకి రావడంతో కోర్టులో వేసిన డబ్ల్యూపీలను వెనక్కి తీసుకుంటాను.. ఇంతటితో వదిలేయమని సదరు కాంట్రాక్టర్ కొంతమంది వైసీపీ నాయకులతో ఇంజనీరింగ్ అధికారులకు ఫోన్లు చేయిస్తున్నట్లు సమాచారం.



ఆస్పరి మండలంలోని ఈ పెద్దనల్లవాగుకు ఎలాంటి పనులు చేయకుండానే రూ.9.85 లక్షలకు దొంగ బిల్లులు పెట్టేశారు

### ఆ ఇద్దరి పాత్రపై అనుమానం..?

మైనర్ ఇరిగేషన్ కర్నూలు డివిజన్‌లో 2014 నుంచి 2019 వరకు నాటి టీడీపీ ప్రభుత్వంలో ముగ్గురు, 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వంలో నలుగురు ఈఈలు పని చేశారు. వీరిలో ఒకరిద్దరు వైసీపీతో అంటకాగి పని చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే నీరు-చెట్టు పనులంటేనే ఎవడి కోసం ఈ పనులు చేపట్టారో..? కోర్టులు చుట్టూ తిరగలేకపోతున్నామంటూ ఓ అధికారి ఒంటికాలుపై లేచేవాడని జలవనరుల శాఖలో ప్రధాన చర్చ జరుగుతోంది. ఆ నీరు-చెట్టు పనుల పేరిటనే వైసీపీ హయాంలో భారీ కుంభకోణానికి తెరతీయడం విమర్శలకు తావిస్తోంది. ఈ భాగోతం వెనుక ఈఈ ఒకరు, ఓ ఏఈఈ కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైస్థాయిలో ఉన్న ఓ అధికారి అనధికార ఆదేశాలతో కాంట్రాక్టరు పెట్టిన దొంగ బిల్లులు అప్‌లోడ్ చేశారని, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఈఈ ఒకరు తోటి ఇంజనీర్లతో ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఫోర్జరీ సంతకాలు, డాక్యుమెంట్లతో దొంగ బిల్లులు పెట్టినట్లు స్పష్టంగా తెలుస్తున్నా.. బాధిత ఇంజనీర్లు ఫిర్యాదులు చేసినా సదరు కాంట్రాక్టరుపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జలవనరుల శాఖ ఎస్ఈ, సీఈలు జోక్యం చేసుకుని వైసీపీ హయాంలో నీరు-చెట్టు పేరిట సాగించిన అవినీతి 'జల'గలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో విచారణ చేయించాలని, అక్రమార్కులపై శాఖ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో లోకాయుక్తాలో కేసు నమోదు చేసేందుకు కూడా కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు.

## మూడు గుడిసెలు అగ్నికి ఆహుతి

**మహానంది, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** ఓ గుడిసెలో సిలిండర్ పేలి మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న మరో రెండు గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ఘటన నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లిలో మంగళవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

గ్రామంలోని కొత్త కొట్టాలకు చెందిన నక్క సుబ్బుడు ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలింది. దాంతో ఆకస్మాత్తుగా మంటలు చేలరేగాయి. ప్రక్కనే ఉన్న సుబ్బుడు తండ్రి లింగమయ్య గుడిసెకు కూడా మంటలు వ్యాపించాయి. దాంతో అక్కడ కూడా గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. భారీ శబ్దం రావడంతో చుట్టు ప్రక్కల నివసించే ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇదే సంఘటనలో మరో గుడిసె కూడా దగ్ధమైంది. స్థానికులు నంద్యాల అగ్నిమాపక కార్యాలయానికి సమాచారమిచ్చారు. దాంతో సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. రూ.లక్ష నగదు, రెండు తులాల బంగారు నగలు కాలిపో యినట్లు బాధితులు తెలిపారు. ఇళ్లల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సుమారు రూ.5లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## ఉద్యోగం ఇప్పించి న్యాయం చేయండి

• పెద్దాసుపత్రి గాంధీ విగ్రహం ఎదుట మహిళ నిరసన



నిరసన తెలుపుతున్న పద్మావతి

**కర్నూలు హాస్పిటల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** భర్తను కోల్పోయి ఒంటరి మహిళ అయిన తనకు సెక్యూరిటీ గార్డు పోస్టు ఇప్పించాలని కోరుతూ మంగళవారం మహిళ వడ్డె పద్మావతి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గాంధీ విగ్రహం ఎదుట ప్లకార్డు చేతపట్టి నిరసనకు దిగారు. ఈ నిరసనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మద్దతు తెలిపారు. తాను 2016 నుంచి కర్నూలు జీజీహెచ్‌లో మహిళా సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నానని, తన భర్త మృతిచెందాక ఏజెన్సీలో కొందరు తనను మానసికంగా, లైంగికంగా వేధించారని అన్నారు. ఈ వేధింపులు తట్టుకోలేక 2023లో ఆత్మహత్యాయత్నం చేశానని, తనను అప్పుడు ఉద్యోగం నుంచి తొలగించారని అన్నారు. తనను వేధించిన వారిమీద పెట్టిన కేసు వెనక్కి తీసుకుంటేనే తిరిగి విధుల్లో తీసుకుంటామని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి అధికారులు తనకు తిరిగి సెక్యూరిటీ గార్డు పోస్టు ఇప్పించి న్యాయం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్యవేదిక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ ఈ విషయాన్ని లోకాయుక్తకు ఫిర్యాదు చేశామన్నారు.

## కేసీలో బాలిక గల్లంతు

**కర్నూలు క్రైం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** నగరంలోని కేసీ కెనాల్‌లో మంగళవారం ఓ బాలిక గల్లంతు అయింది. వివరాలు.. కేవీఆర్ డిగ్రీ కళాశాల సమీపంలోని ఓ కాలనీకి చెందిన శాంతమ్మ అనే మహిళ తన కూతురు షేకూన్‌బీ (16)తో కలిసి మంగళవారం సాయంత్రం కేసీ కెనాల్ దగ్గరకు వచ్చింది. కాళ్లు కడుకుందామని కేసీలో మెట్లు దిగుతుండగా.. ప్రమాదవశాత్తు షేకూన్‌బీ జారి పడిపోయింది. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో బాలిక గల్లంతైంది. తల్లి కేకలు వేసినా ఫలితం దక్కలేదు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలించినా ఆచూకీ లభించలేదు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## పదిమందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

**కర్నూలు క్రైం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** నగర శివారులో సుంకేసుల రోడ్డులో సంజీవని హాస్పిటల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు మంగళవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో ఎస్ఐలు ఎర్రన్న, ఆర్ఎస్ఐ హుశేన్‌లు తనిఖీలు చేపట్టారు. మొత్తం పదిమందిపై కేసులు నమోదు చేశారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామని సీఐ తెలిపారు.

## అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలి



మాట్లాడుతున్న జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి

• ఎంపీడీవోల శిక్షణలో జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి

**కర్నూలు న్యూసిటీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఎంపీడీవోలు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకోవాలని జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రీయ స్వరాజ్ అభియాన్ నిధులతో ఏపీ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ ద్వారా కలెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం రెండురోజుల శిక్షణ ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోలు, ఈవోఆర్డీలతో పాటు పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్లకు జిల్లా పరిషత్ ఆవరణలోని జిల్లా వనరుల శిక్షణ కేంద్రం (డీపీఆర్సీ)లో శిక్షణ నిర్వహిం చారు. ప్రజా ప్రణాళిక ప్రచారం (2024-25) ద్వారా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (2025-26) తయారీ ప్రక్రియకు సంబంధించి జిల్లా స్థాయి టీఓటీలు శిక్షణ ఇచ్చారు. సీఈవో మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పంచాయతీల్లో సురక్షిత మంచి నీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. నిధులను ఖర్చు చేసేముందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతోనే గ్రామాలను అభివృద్ధి చేయవచ్చన్నారు. డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బారెడ్డి, కర్నూలు, నంద్యాల డీపీవోలు జి.భాస్కర్, జమీఉల్లా, నంద్యాల డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, కర్నూలు, నంద్యాల పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్లు జి.శ్రీనివాస్, బి.గోవింద్‌నాయక్, నంద్యాల ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ పాల్గొన్నారు.

## పంచలోహ విగ్రహాల అప్పగింత



పంచలోహ విగ్రహాలను అప్పగిస్తున్న సీఐ

**బేతంచెర్ల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) :** పట్టణ శివారులోని బుగ్గానిపల్లె రోడ్డు వైపు ఉన్న అయ్యప్ప స్వామి గుడిలో ఈ ఏడాది జూలై 7న అపహరణకు గురైన విఘ్నేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పంచలోహ విగ్రహాలను కమిటీ సభ్యులకు సీఐ వెంకటేశ్వరరావు మంగళవారం రాత్రి అప్పగించారు. గత నెల 28న నంద్యాల జిల్లా బెలూం గుహల వద్ద ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, అపహరణకు గురైన స్వామివార్ల పంచలోహ విగ్రహాలను రికవరీ చేసినట్లు సీఐ తెలిపారు. అయ్యప్ప స్వామి దేవ స్థానం కమిటీ సభ్యులు పోలూరు విజయ రాఘవరావు, బొల్లి ఎల్లాకృష్ణుడు, సుబ్రహ్మణ్యంకు విగ్రహాలను అప్పగించినట్లు తెలిపారు.

## వ్యక్తికి గాయాలు

**కొలిమిగుండ్ల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) :** మండలంలోని కల్వటాల సమీపంలోని రామ్‌కో సిమెంట్ పరిశ్రమ వద్ద లారీ బైకును ఢీకొన్న ఘటనలో నందిపాడు గ్రామానికి చెందిన ఈశ్వర రెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు వెల్లడించారు. ఈశ్వరరెడ్డి కొలిమిగుండ్ల నుంచి బైకుపై స్వగ్రామానికి వెళ్తుండగా లారీ ఢీకొట్టింది. దీంతో కాలికి బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అతడిని ఆసుపత్రికి తరలించారు.

## కోనేటిలో పడి వ్యక్తి మృతి

**వెల్దుర్తి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** మండలంలోని బ్రహ్మగుండక్షేత్రం కోనేరులో పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాల మేరకు.. కల్లూరు మండలం కొల్లంపల్లి తండాకు చెందిన వెంకటేశ్ నాయక్ (38) శివమాల దీక్ష చేసేందుకు మంగళవారం ఉదయం బ్రహ్మగుండం క్షేత్రానికి వెళ్లాడు. స్నానం చేసేందుకు వెళ్లి కోనేటిలో పడి మునిగిపోయాడు. గమనించిన కొందరు యువకులు ఒడ్డుకు తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోయింది. అప్పటికే నీళ్లల్లో ఊపిరాడక మృతిచెందాడు. కాగా ఈ విషయంలో కేసు నమోదు కాలేదు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**మంత్రాలయం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు మాదవరం ఎస్ఐ విజయకుమార్ మంగళవారం తెలిపారు. వివరాల మేరకు.. కర్ణాటకలోని గిల్లేసూగూరు గ్రామానికి చెందిన ఈడిగ నాగేష్ అనే వ్యక్తి తన బైక్‌పై అక్రమంగా మద్యం తెస్తుండగా మంత్రాలయం మండలం మాధవరం సంత మార్కెట్ సమీపంలో పట్టుకున్నారు. మూడు బాక్సులో తీసుకవస్తున్న కర్ణాటక 90 ఎంఎల్ మద్యం టెట్రా ప్యాకెట్లును స్వాధీనం చేసుకొని, బైక్‌ను సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేశారు. నిందితుడిని ఎమ్మిగనూరు కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కర్ణాటక మద్యం విక్రయించినా, సరఫరా చేసినా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. సోమశేఖర్, వీరేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

**క్రైమ్ న్యూస్**

## మాధవరంలో బాలిక అదృశ్యం

• కేసు నమోదు

**మంత్రాలయం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (17) అదృశ్యం అయినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తన కూతురు ఈనెల 4న ఉదయం బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటికి తిరిగి రాలేదని, బంధువులు వద్ద వెతికినా ప్రయోజనం లేకపోవడంతో తల్లి మాధవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలిక అదృశ్యం కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పురుగు మందు ప్రభావంతో వ్యక్తి మృతి



దాసరి గోవిందు (ఫైల్)

**ఆస్పరి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) :** కర్నూలు జిల్లా ఆస్పరి మండలం అలిగేర గ్రామానికి చెందిన వ్యక్తి పురుగుల మందు ప్రభావానికి మృతి చెందాడు. మంగళవారం బంధువులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన దాసరి గోవిందు (38) గుంటూరు జిల్లా తాటికుంట గ్రామానికి వలస వెళ్లాడు. అక్కడ పది ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని మిరప, ఇతర పంటలు సాగు చేశాడు. సోమవారం మిరపపంటకు పురుగుమందు పిచికారి చేశాడు. పురుగుమందు డోసు ప్రభావానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందినట్లు ఎంపీటీసీ రహీమ్ తుల్లా, మాబు, తలారి వెంకటరాముడు తెలిపారు. మృతుడికి భార్య దాసరి లక్ష్మి, ముగ్గురు కూతురులు, ఒక కుమారుడు ఉన్నారు.

## కారు బోల్తా..



చాగలమర్రిలో హైవేపై బోల్తాపడ్డ కారు

**చాగలమర్రి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** డివైడర్‌ను ఢీకొని కారు బోల్తాపడిన చాగలమర్రి 40వ జాతీయ రహదారి బైపాస్‌పై మంగళవారం చోటు చేసుకుంది. హైదరాబాదుకు చెందిన నాగేష్ కుటుంబ సభ్యులు కారులో తిరుమలకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో చాగలమర్రి ఎస్‌కేఆర్ డాబా సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాప డింది. ప్రమాదంలో నాగేష్, చంద్రశేఖర్, సాయిరాం, అఖిల, నాగలక్ష్మి స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న టోల్‌ప్లాజా అంబులెన్స్, 108 సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వారికి వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## ముగ్గురిపై కేసు నమోదు

**పెద్దకడుబూరు, నవంబరు (ఆంధ్రజ్యోతి)5:** దాడిచేసిన ముగ్గురిపై కేసు నమోదు అయినట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మురవణి గ్రామానికి చెందిన బోయ యంకన్న, మరో ఇద్దరు కలిసి కుక్క విషయంలో అదే గ్రామానికి చెందిన చాకలి నరసింహులుపై దాడి చేశారన్నారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**పేకాటరాయుళ్ల అరెస్టు**

మండల పరిధిలోని రంగాపురం గ్రామ సమీపంలో పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. గ్రామ సమీపంలో 11మంది పేకాట ఆడుతుండగా పక్కా సమాచారంతో దాడి చేసినట్లు తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మిగితా వారు పరారీలో ఉన్నట్లు వివరించారు. వారి నుంచి రూ 20వేల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**కర్నూలు క్రైం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజఫర్‌నగర్‌లో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు ఎస్టేట్‌లోని ఓ అట్టల ఫ్యాక్టరీలో నాగేశ్వరరావు (40) అనే వ్యక్తి గుమాస్తాగా పని చేసేవాడు. ఇటీవల రూ.3 లక్షల దాకా అప్పులయ్యాయి. దీంతో మనస్తాపానికి గురైన ఆయన మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.















# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు ఎస్టీయూ నాయకుల వినతి**


రామకృష్ణకు పూల బొకే ఇస్తున్న ఎస్టీయూ నాయకులు

**కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** విద్య, ఉపాధ్యాయ రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గోకారి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించలేదని, కొత్త ప్రభుత్వం కూడా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని అన్నారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించి పెరుగు తున్న ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటిం చాలన్నారు. ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే జీవో నెంబరు 117న రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలో ఆంగ్లతోపాటు తెలుగు, ఉర్దూ, కన్నడ మాధ్యమాలను సమాంతరంగా కొనసాగించా లని కోరారు. సీపీఎస్, జీపీఎస్‌లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఎంటీఎస్ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. స్పందించిన సీపీఐ నేత రామకృష్ణ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## కబ్జాలను అరికట్టాలి

**టీడీపీ నాయకుల డిమాండ్**


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**కర్నూలు అర్బన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** వైసీపీ కార్పొరేటర్ల కబ్జాలను అరికట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ కార్పొరేటర్లు పరమేష్, క్రాంతికుమార్ మాట్లాడుతూ 23వ వార్డులోని శ్రీరామ్‌నగర్ కార్పొరేటర్ కటారు పల్లవి ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి బంకులు, టిఫిన్ సెంటర్లు, వాటర్ ప్లాంట్లు, గుడిసె, మరో ఇంటిని అక్రమించి అక్రమంగా నిర్మించుకున్నారని ఆరోపించారు. సాక్షి పేపర్ ఫొటోగ్రాఫర్ సీ. క్యాంప్ బస్టాండ్‌లోని బేబీప్యూరి ఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను అక్రమంగా పెట్టుకున్నారన్నారు. కటారు పల్లవి భర్త కటారి సురేష్ మోటార్ వర్క్ షాపు నడుపుకుంటున్నారని, శ్రీరామ్ నగర్‌కు చెందిన వైసీపీ కార్యకర్త మద్దిలేటి కటారు పల్లవి బంధువు శ్రీరామ్‌నగర్ మెయిన్ ఎంట్రెన్స్‌లో ఇళ్లకు అడ్డంగా షెడ్ వేసుకుని హోటల్ నడుపుతున్నారని, ప్రభుత్వ కొళాయిని తన హోటల్‌కు మాత్రమే వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ క్రియాశీలక కార్యకర్త పెయింగ్ కాంట్రాక్టర్ పి.చిట్టిబాబు 60 అడుగుల రోడ్డులో స్థలం కబ్జా చేసి కొట్టం వేసుకున్నారని ఆరోపించారు. రైతు బజార్ సెక్యూరిటీ గార్డు రూమ్‌లను తొలగించి గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్త, కార్పొరేటర్ అండతో షెడ్‌ను నిర్మించుకుని కిరాణం షాపు నిర్వహిస్తున్నాడని, ఇలా ఎన్నో రకాల కబ్జాలు చేశారని మండిపడ్డారు. వీటిపై కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు గున్నామార్క్, అబ్బాస్ స్వామిరెడ్డి, మోహిద్దీన్, నీవన్, ఫారోజ్ ఖాన్, ఖాదర్‌బాషా, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో మొరాయించిన లిఫ్టులు


పని చేయని న్యూ డయోగ్నస్టిక్ బ్లాక్ లిఫ్ట

**కర్నూలు హాస్పిటల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం రెండు ప్రధాన లిఫ్టులు మొరాయించాయి. క్యాజువాల్టీ వద్ద ఉన్న లిఫ్టుకు అధికారులతోపాటు దివ్యాంగులు, రోగులు, జనన, మరణ సర్టిఫికెట్ల కోసం ప్రతిరోజు వందల సంఖ్యలో సూపరింటెండెంట్ కార్యాలయానికి వస్తుంటారు. మధ్యాహ్నం నుంచి లిఫ్ట మొరాయించడంతో దివ్యాంగులు మెట్లు ఎక్కలేక అవస్థలు పడ్డారు. ఇక రెండోది అత్యంత కీలకమైన న్యూడయోగ్నస్టిక్ బ్లాక్. ఇందులో గ్రౌండు ఫ్లోర్‌లో పరీక్షల కోసం వచ్చే రోగులు, గర్భిణుల కోసం లిఫ్టును ఏర్పాటు చేశారు. ఈ లిఫ్ట కూడా ఉదయం పని చేయకపోవడంతో సాధారణ ఓపీ రోగులు, గర్భిణులు మెట్లు ఎక్కలేక ఇబ్బందులు పడ్డారు.

## సీఎంను కలిసిన సోమిశెట్టి


సోమిశెట్టిని పలకరిస్తున్న సీఎం చంద్రబాబు

**కర్నూలు అర్బన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం విజయవాడలోని సెక్రటేరియట్‌లోని సీఎం చాంబర్లో కలిసిన అనంతరం జిల్లాలో పార్టీ పరిస్థితిని సీఎం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్తకు సభ్యత్వం అందించాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపజేయాలి


పోస్టరను విడుదల చేస్తున్న అధికారులు

**ఓర్వకల్లు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** పొదుపు మహిళా సంఘాల సభ్యులతో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపజేయాలని డీపీఎం చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఓర్వకల్లులోని మండల సమైఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పొదుపు, గ్రామాఖ్య సంఘాల సభ్యులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. అడిషినల్ డీపీఎం లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామ సంఘంలో జరిగే సమా వేశాల్లో ప్రకృతి వ్యవసాయం అజెండా పెట్టి వాటిపైన చర్చించాలన్నారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఏపీఎం వెంకట్రామిరెడ్డి, వంశీకృష్ణ, తేజశ్విని, కాశీం, వెంకటరమణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: సీఐ



మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్

**కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను ఖచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ అన్నారు. మంగళవారం సేఫ్ ఇండియాలో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలోని శ్రీచైతన్య కే-4 పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మన్సూరుద్దీన్ మాట్లాడుతూ వాహనాలను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపరాదన్నారు. హెల్మెట్లు ధరించకపోవడం వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని, డ్రంకెన్ డ్రైవ్‌తో ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు. ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, నాలుగు రోడ్ల కూడలిలోని సిగ్నల్స్, గుర్తుల వంటి వాటిపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్, కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సుహాసిని, డీన్ హుశేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలివ్వాలి: సీఐటీయూ


కల్లూరు మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లు

**కల్లూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ నగర కార్యదర్శి సీహెచ్.సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా డే సందర్భంగా శరీన్‌నగర్, కల్లూరు, ముజఫర్‌నగర్, వీకర్‌సెక్షన్ కాలనీలోని ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లుకు పనిభారం తగ్గించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కె.సుధాకరప్ప, జి.ఏసు ఆశా వర్కర్లు జ్యోతి, రాణి, రజిని, ఇమాంబి పాల్గొన్నారు.

## ప్రతి అర్జీని పరిష్కరిస్తాం: తహసీల్దార్

**కల్లూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** రెవెన్యూ గ్రామసభలో రైతులు ఇచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామని కల్లూరు తహసీల్దార్ కె.ఆంజనేయులు అన్నారు. రీసర్వేలో భాగంగా జరిగిన తప్పులను సవరణకు పుసులూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయ న రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. టీడీపీ నాయకుడు పుసులూరు ప్రభాకర్‌రెడ్డి, బి.కృష్ణ, సర్పంచు రాజేశ్వరీ, ఎంపీటీసీ మస్తాన్ పాల్గొన్నారు.

## 'టిడ్కో గృహాలు మంజూరు చేయాలి'

**కర్నూలు కల్చరల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** జిల్లాలోని పేద బ్రాహ్మణులకు టిడ్కో గృహాలు మంజూరు చేయాలని టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు బుచ్చి రాంప్రసాద్, కన్వీనర్ ఈమని సూర్య నారాయణలకు టీడీపీ నగర బ్రాహ్మణ సాధికార సమితి నాయకుడు సండేల్ చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. సండేల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది పేద బ్రాహ్మణులకు సొంత ఇళ్లు, స్థలాలు లేవని అన్నారు.

## ఉషూలో జిల్లాకు పతకాలు

**కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ +2 ఉషూ పోటీలు శ్రీకాకుళంలో జరిగాయి. ఈ పోటీల్లో జిల్లా ఉషూ మార్షల్స్ ప్రతిభ కబబర్చి 8 పతకాలు సాధించారు. జయ కుమారి, అశ్విత, శిరీష బంగారు పతకాలు, శివలక్ష్మి, మధుమేఘన, పుష్పవతి, గౌరమ్మ, కీర్తన సిల్వర్ పతకాలు సాధించారు. మంగళవారం వీరిని జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 కార్యదర్శి సి.హర్షవర్థన్, జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, మేనేజర్ లక్ష్మీనరసమ్మ, కేజీబీవీ పీఈటీ నాగసులోచన, మాధవలక్ష్మి, వెంకటలక్ష్మి అభినందించారు.

## విత్తనశుద్ధి తప్పనిసరి: ఏవో

**సి.బెళగల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని పోలకల్లు గ్రామంలో సోమప్ప అనే రైతు వేరుశనగ పొలంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.

## స్వీపర్లను విధుల్లోకి తీసుకోవాలి: సీఐటీయూ

**కర్నూలు రూరల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్లను విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ నగర కార్యదర్శి సాయిబాబా, నరసింహులు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తబస్టాండ్ ఆవరణలో స్వీపర్లు, స్కావెంజర్లతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి యూనియన్ నాయకులు నరసింహులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీహెచ్. సాయిబాబా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆర్టీసీ స్వీపర్లు, స్కావెంజర్ల యూ నియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసమావేశంలో యూని యన్ కార్యదర్శి టి.దేవరాజు, రమేష్, మద్దిలేటి, నారాయణ, రాజు, చందు, ఆశీర్వాదమ్మ, రేణుకమ్మ, శేషమ్మ పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదును వినియోగించుకోవాలి

**గూడూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. మంగళవారం గూడూరులోని వెలుగు కార్యాలయంలో స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఈనెల 9, 10, 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శివ నాగప్రసాద్, కమిషనర్ నాగరాజు, సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## అమర్త్యసేన్ సేవలు మరవలేనివి

**కర్నూలు అర్బన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** అర్థశాస్త్రానికి అమర్త్యసేన్ సేవలు మరువలేనివని ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ పీఎస్ షావలి ఖాన్ అన్నారు. మంగళవారం డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో ఎకనామిక్స్ శాఖ, మానవ శక్తి పరిశోధన కేంద్రం సంయుక్తంగా నోబెల్ అవార్డు గ్రహీత అమర్త్యసేన్ జయంతిని నిర్వహించారు. అనంతరం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అమర్త్యసేన్ పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ లోక్‌నాథ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## 'బోగస్ సర్టిఫికెట్లను రద్దు చేయాలి'

**కర్నూలు హాస్పిటల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగాలు పొందేందుకు అక్రమ మార్గంలో బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందారని, తక్షణమే వాటిని రద్దు చేయాలని ఏపీ డీఎస్సీ కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎర్రపురెడ్డి విశ్వనాథ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలో బోగస్ సర్టిఫికెట్ల రద్దుకు తీర్మానం చేయాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

**కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** స్థానిక ఒకేషనల్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న డి.మనోజ్ నాయక్ పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో ఈనెల 8వ తేదీ నుంచి 10 వరకు జరిగే రాష్ట్ర స్థాయి అండర్-19 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక య్యాడు. మంగళవారం ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ విద్యార్థిని అభినందించి ప్రోత్సాహక బహుమతి అందజేశారు.



## విజేతకు అభినందన

**కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** ఇటీవల గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలుర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జడ్పీ హెచ్ఎస్ బెళగల్ లిఫ్టర్ దూద్‌వలి 102 కేజీలో ద్వితీయ స్థానం సాధించాడు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ విద్యార్థిని తన చాంబరులో అభినందించారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**కర్నూలు క్రైం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. ఈ ఘటన మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుధవారపేటలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ సమస్యలతో గిడ్డమ్మ అనే మహిళ ఈ నెల ఒకటిన వంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భర్త, బంధువులు గుర్తించి ఆమెను ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'కళాజాతాను జయప్రదం చేయండి'

**కర్నూలు న్యూసిటీ, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** ఎల్ఐసీ ఉద్యోగుల అధ్వ ర్యంలో నిర్వహించే కళాజాతాను జయప్రదం చేయాలని ఎల్ఐసీ ఉద్యోగుల సౌత్ సెంట్రల్ జోన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సెక్రటీ జి.తిరుపతిరావు పిలుపునిచ్చారు. మంగళవారం కేకే భవన్‌లో కార్మిక, ప్రజా సంఘాల సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ బెంగళూరులో జరుగుతున్న సౌత్ సెంట్రల్ ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం మహాసభల సందర్భంగా కళాజాతాను నిర్వహిస్తున్నామన్నారు. కళాజాతలో ప్రభుత్వరంగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. ఈనెల 13న నగరంలోని సి.క్యాంపు కూడలికి కళాజాతా చేరుకుంటుందన్నారు. సమావేశంలో కడప డివిజన్ సెక్రటరీ రఘు నాథరెడ్డి, హైదరాబాద్ డివిజన్ సెక్రటరీ మద్దిలేటి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు, ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎ.సుభాన్ పాల్గొన్నారు.

## 10న శ్రీవారి ఆర్జిత సేవలు


బ్రోచర్‌ను విడుదల చేస్తున్న సీతారామ కల్యాణ మహోత్సవ సమితి ప్రతినిధులు

**కర్నూలు కల్చరల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** నగరంలోని సీతారామ కల్యాణ మహోత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 10న శ్రీవాని ఉదయా స్తమాన ఆర్జిత సేవలు నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్ష, గౌరవాధ్యక్షులు కె.క్రిష్ణన్న, డాక్టర్ ఎం.మోక్షేశ్వరుడు తెలిపారు. మంగళవారం నగరంలో కిడ్స్ వరల్డ్ సమీపంలోని గోశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమ వివరాలు తెలిపే బ్రోచర్‌ను వారు విడుదల చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10న నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నటుల తెలిపారు. ఆర్జిత సేవల్లో పాల్గొనేవారు 94947 737375, 98666 98431 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షుడు ఎస్‌జీ మహాబలేష్, కోశాధికారి పరుచూరి కల్కి, మురళి, గోశాల ఈఓ ఎన్ శోభ, ఇతర ప్రతినిధులు నటేశ్ కుమార్, ఎస్వీ నారాయణ రెడ్డి, చల్లా దామోదర్‌రెడ్డి, అచ్చి నరసింహా రావు పాల్గొన్నారు.

## 18న రాష్ట్రవ్యాప్త ఆందోళన

**కర్నూలు న్యూసిటీ, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** పేదల ఇండ్ల స్థలాల కోసం ఈనెల 18న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామక్రిష్ణ తెలిపారు. మంగళవారం సీఆర్ భవన్‌లో సీపీఐ జిల్లా సమితి సమావేశం సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన సీపీఐ జాతీయ కార్య దర్శి సీతారం ఏచూరి, అనంతపురం సీనియర్ నాయకుడు ఎంవీ. రమణ లకు సంతాపం ప్రకటించారు. ఈసందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ గతంలో వైసీపీ హయాంలో తవ్వకాలు జరపాలని చూస్తే టీడీపీతో కలిసి వ్యతిరేకంగా ఉద్యమాలు చేశామన్నారు. ప్రజలకు ఇస్తామన్న పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శివర్గసభ్యుడు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, రాష్ట్ర కార్య వర్గసభ్యుడు ఆవుల శేఖర్, లెనిన్‌బాబు పాల్గొన్నారు.

## 'ప్రజాపోరు'ను జయప్రదం చేయండి: సీపీఎం

**కర్నూలు న్యూసిటీ, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** సీపీఎం ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రెండేళ్ల తరువాత ప్రజలపై భారాలు వేస్తే ఈ కూటమి ప్రభుత్వం కేవలం మూడు నెలలకే అధిక భారాలు మోపుతుందన్నారు. ఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ప్రజాపోరు పేరుతో ఈ నెల 8వ తేదీ నుంచి 14 వరకు ఆందోళనలు చేపతామన్నారు. ఈ సమావే శంలో నగర కార్యదర్శులు టి.రాముడు, రాజశేఖర్ ఉన్నారు.

## జాబ్‌కార్డుకు దరఖాస్తు చేసుకోండి

**సి.బెళగల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** జాబ్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీవో రామన్న అన్నారు. మంగళవారం మండల ఉపాధి శిక్షణ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 'అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు'

**తుగ్గలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని శభాష్‌పురం, పెండేకల్ తదితర గ్రామాల్లో పర్యటించి గ్రామస్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. చిన్న చిన్న విషయాలకు గొడవ పడొద్దని, సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అక్రమ మద్యం, నాటుసారాపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తుగ్గలి, జొన్నగిరి ఎస్ఐలు కృష్ణమూర్తి, జయశేఖర్ ఉన్నారు.

## 'పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌తో భరోసా'



బాధితులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే శ్యాంబాబు

**పత్తికొండ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** పేదకుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ భరోసాను ఇస్తుందని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. మంగళవారం పత్తికొండ క్యాంపు కార్యాలయంలో పది కుటుంబాలకు రూ.9.88లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పేదల వైద్యఖర్చులకు ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందన్నారు. తెలుగుయువత రాష్ట్ర నాయకులు బత్తిని లోక్‌నాథ్, ఎస్టీసెల్‌నాయకులు వెంకటపతి ఉన్నారు.

## వలస వెళ్లొద్దు.. పనులు కల్పిస్తాం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

**తుగ్గలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** వ్యవసాయ కూలీలు వలస వెళ్లొద్దని పనులు కల్పిస్తామని ఏపీవో హేమసుందర్ అన్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతిలో 'వలసబాట' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించారు. తుగ్గలిలో కూలీలతో మాట్లాడుతూ దరఖాస్తు చేసుకుంటే పనులు కల్పిస్తామన్నారు. ఈసీ ప్రదీప్, టీఏలు ఉన్నారు.

## 'పోర్టల్ వారం పని చేయదు'

**ఆదోని టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** భవన నిర్మాణాల ప్లాన్‌కు అనుమతికి సంబంధించిన డీపీఎంఎస్ పోర్టల్ మరో వారం వరకు పని చేయదని మున్సిపల్ అధికారులు ప్రకటించారు. పోర్టల్‌లో మార్పులు, చేర్పులు చేస్తున్న కారణంగా నిలిపివేశారు. ఈ నెల 5న ప్రారంభించాల్సి ఉండగా మరో వారం పొడిగించారు. దీంతో భవన నిర్మాణదారులు ఆందోళన చెందుతున్నారు

# దాహం.. దాహం



పని చేయని మినీ వాటర్ ట్యాంకు

- నాలుగు రోజులుగా తాగునీరు బంద్
- మద్దికెర మజరా గ్రామం బొజ్జనాయునిపేట వాసుల అవస్థలు

**మద్దికెర, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, భూగర్భ జలాలు పెరిగినా ప్రజలకు దాహం తీరడం లేదు. గుక్కెడు నీటికోసం అల్లాడిపో తున్నారు. మద్దికెరకు మజరా గ్రామమైన బొజ్జనాయుని పేట గ్రామంలో దాదాపు 70 కుటుంబాలు నివసిస్తున్నాయి. నాలుగు రోజుల నుంచి నీరు రావడం లేదు. దీంతో వ్యవసాయ బోర్లనుంచి నీరు తెచ్చుకుం టున్నారు.

తమ గ్రామంలో ఒక్కటే ట్యాంకు ఉంద న్నారు. అధికారులు స్పందించి మిపీ ట్యాంకు లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జల్‌జీవన్ మిషన్ కింద పైపులైన్ వేసినా కనెక్షన్ ఇవ్వక పోడంతో ఇంటింటి కొళాయి కలగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ ట్యాంకులకు మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరిస్తా మన్నారు.

**నాలుగు రోజులుగా నీరు లేదు**



గ్రామంలో నీటి పథకాలు పని చేయకపోవడంతో నాలుగు రోజులుగా తాగునీరు లేదు. పంచాయతీ అధికారులు ట్యాంకుకు మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించాలి. **- ప్రతాప్, బీఎన్ పేట**

**నీటి కోసం పొలాలకు..**



గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో పొలాలకు వెళ్లి తాగు నీరు తెచ్చుకుం టున్నాం. పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేసి నీటి సమస్య తీర్చాలి. **- వీరేంద్ర, బీఎన్‌పేట**

## ఏపీఎస్పీడీసీఎల్ బోర్డు లీగల్ కౌన్సిల్‌గా జనార్దన్

**ఆదోని రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** డివిజన్ ఏపిఎస్‌పిడిసిఎల్ బోర్డు లీగల్ కౌన్సిల్‌గా ఆదోని న్యాయవాది మొలగవల్లి జనార్దన్ ఎంపికవ్వడంపై సీనియర్ న్యాయవాదులు



మల్లికార్జున, రవికృష్ణ, భాస్కర్ రెడ్డి, సోమశేఖర్, తాయన్న మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఆదోని డివిజన్‌లో విద్యుత్ శాఖలో పెండింగ్ ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయడానికి, లీగల్ అడ్వైజర్‌గా ప్రభుత్వం ఆదోని బార్ అసోసియేషన్ నుంచి జనార్దన్‌ను నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ ఏడాది నవంబరు 1వ తేదీ నుంచి 2027 అక్టోబరు 31 వరకు పదవిలో ఉంటారు. జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## శుక్రవారం డ్రైడే తప్పక పాటించాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డా.భాస్కర్

- డీఎంహెచ్‌వో డా.భాస్కర్

**ఆదోని రూరల్ నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** దోమల నివారణకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే నిర్వహించాలని డీఎంహెచ్‌వో భాస్కర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా మలేరియా అధికారి నూకరాజుతో కలిసి పెద్దతుంబళం పెహెచ్‌సీ, పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్యులు, ఏఎన్ఎం, ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించారు. వతాశిశు మరణాలను తగ్గించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా కుష్ఠు, క్షయపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు అనిల్ సాగర్, ఆశలత పాల్గొన్నారు.

**ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి**

**ఆదోని అగ్రికల్చర్:** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు తిప్పన్న, ఆశా వర్కర్ల సంఘం మండల కార్యదర్శి రాజేశ్వరి కోరారు. మంగళవారం డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వానికి, ఆశా వర్కర్లకు కుదిరిన ఒప్పందాన్ని ఇంతవరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణను 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా చూడాలన్నారు. కనీస వేతనం, భీమా కూడా పొందే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు నాగమ్మ, లతా, త్రివేణి, గిరిజ, మంజుల పాల్గొన్నారు.

## రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తే చర్యలు




రైతులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ భరద్వాజ్, ఎమ్మెల్యే పార్థసారథి

- కొనుగోలు చేసిన వెంటనే రైతులకు చెల్లింపులు చేయాలి
- సబ్ కలెక్టర్ భరద్వాజ్, ఎమ్మెల్యే పార్థసారథి

**ఆదోని అగ్రికల్చర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** మార్కెట్ యార్డ్‌లో వ్యాపారులు రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తే చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి హెచ్చరించారు. మంగళవారం మార్కెట్ యార్డ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సెక్రెటరీ కార్యాలయంలో ఏడీయం నారాయణమూర్తి, సెక్రటరీ రామ్మోహన్ రెడ్డి, డీఈ సుబ్బారెడ్డితో యార్డులో అభివృద్ధి పనులపై సమీక్షించారు. పంట ఉత్పత్తులు తడవకుండా తీసుకోవాల్సిన చర్యలు, ప్లాట్‌ఫాం ఎత్తు పెంచేందుకు, కాల్వల నిర్మాణానికి నిధులు కేటాయింపుపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపామని ఆమోదించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కమీషన్ ఏజెంట్లు రైతుల నుంచి కమీషన్ కాకుండా వడ్డీతోపాటు ఇతర కత్తిరింపులు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, గుర్తించి లైసెన్స్ రద్దు చేయాలని సూచించారు. పరిశ్రమల్లో బయట పత్తి, వేరుశనగ విక్రయిస్తే వచ్చే నష్టాలు మార్కెట్ యార్డ్‌లో విక్రయిస్తే పొందే లాభాలపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సరుకు అమ్మిన వెంటనే అదేరోజు చెల్లింపులు చేయాలన్నారు. దిగుబడి తూకాల్లో పారదర్శకత ఉండాలని, మోసం జరిగితే సహించేంది లేదని హెచ్చరించారు. ఉచిత సేవలు వైద్య శిబిరం, విశ్రాంతి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్‌లో పత్తి, వేరుశనగ రైతులతో మాట్లాడారు.

పత్తికి గిట్టుబాటు ధర లేదని కేవలం సీసీఐ ముందుకు నమోదు చేసుకుంటేనే కొనుగోలు చేస్తు న్నారని వారి దృష్టికి తీసుకువచ్చారు. వేరుశనగ తూకాలు వేసే సమయంలో కూలీలు మోసం చేస్తున్నారని, డబ్బా దిగుబడిని తీసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఇలాంటివి ప్రోత్సహించ వద్దని రైతులకు అన్యాయం జరగకుండా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రానిక్ కాటాను పరిశీలించి వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. తహసీల్దార్ శివరాముడు, మునిసిపల్ కమిషనర్ కృష్ణ, సహాయ కార్యదర్శి శాంత కుమార్ ఉన్నారు.




## సారా విక్రేత అరెస్టు

**ఆదోని రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** బసాపురం శివార్లలో సారా విక్రయిస్తున్న మహిళను మంగళవారం అరెస్టు చేసినట్లు ఇస్సీ ఎస్ఐ నాగేంద్ర తెలిపారు. 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

## పశుగణనకు సహకరించాలి

**మద్దికెర, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** ఎం.అగ్రహారం గ్రామంలో చేస్తున్న పశుగణనకు సహకరించాలని పశువైద్యాధికారి కృష్ణ నాయక్ కోరారు. మంగళవారం పశుగణను పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలో మొత్తం 11 గ్రామాల్లో పశు సంపద వివరాలనుల నమోదు చేస్తామని తెలిపారు.

## అడిగిన వారందరికీ 'ఉపాధి'

**ఆలూరు రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** అడిగిన వారందరికీ ఉపాధి కల్పించడమే లక్ష్యమని డ్వామా ఏపీడీ పద్మావతి అన్నారు. మంగళవారం సీఎల్ఆర్‌సీ భవనంలో మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తామని వలస వెళ్లొద్దని సూచించారు.

## తల్లిని రోడ్డుపాలు చేసినందుకు కేసు పెట్టాలి

**ఆదోని, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** తల్లిని వద్దని అర్థరాత్రి నడిరోడ్డుపై వదిలేసిన బిడ్డలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మహిళా సంఘం నాయకురాలు శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. పత్తికొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిరుపతమ్మను మంగళవారం ఆమె పరామర్శించారు. బిడ్డలను కన్నతల్లి భారం కావడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా కుమారుడు శ్రీనివాసులు, కుమార్తెలు శ్రీదేవి, సరస్వతిలపై కేసు నమోదు చేసి, శిక్షిస్తే ఇంకొకరు అలా చేయరని అన్నారు. చట్టపరంగా ఎలాంటి కేసు నమోదు చేయాలో ఆ విధంగా చూసి శిక్షించాలని డిమాండ్ చేశారు.



తిరుపతమ్మను పరామర్శిస్తున్న శ్రీ లక్ష్మి

## గ్రామాల్లో నిఘా : ఎస్ఐ



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ వెంకట నరసింహులు

**ఆలూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచినట్లు ఆలూరు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. మంగళవారం కురవల్లి గ్రామంలో పల్లెనిద్ర నిర్వహించారు. రాత్రిళ్లు ద్విచక్ర వాహనాలపై ప్రమాణం వద్దని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సారా, మట్కా, పేకాట నిర్వహిస్తే గ్రామ బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.

## సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా

**తుగ్గలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** టీడీపీ సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల బీమా వర్తిస్తుందని మాజీ ఎంపీపీ గురుస్వామి, తిరుపాల్ నాయుడు, బాలన్న, రవి యాదవ్, లక్ష్మన్నస్వామి, సర్పంచ్ ఓబులేసు అన్నారు. మంగళవారం జొన్నగిరిలో టీడీపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. వల్లె వెంకటేశ్, టీవీ సోము, జయరామ్, జయచంద్ర, అంజి, పులికొండ, కృష్ణ, మైరాముడు, వెంకటేశ్, రాజు పాల్గొన్నారు.




## ఎల్లెల్సీలో జలచౌర్యాన్ని అరికట్టాలి

**ఆదోని అగ్రికల్చర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** తుంగభద్ర దిగువ కాలువ నీటి వాటా జలచౌర్యాన్ని అరికట్టాలని రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబు కోరారు. సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతిపత్రం ఇచ్చారు. టీబీ డ్యాం నుంచి రాష్ట్ర వాటా కింద 734 క్యూసెక్కుల నీరు రావాల్సి ఉండగా ఎల్ఎల్‌సీ ద్వారా 250 క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చిందన్నారు. రాష్ట్ర సరిహద్దులో ప్రాజెక్టు నిర్మించి గ్రావిటీ ద్వారా వేదవతి ప్రాజెక్టుకు అనుసంధానం చేసి 60 టీఎంసీల నీటిని కేటాయిస్తే పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవు తుందన్నారు. కౌతాళ మేలిగనూరు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించాలని కోరారు.



మంత్రి నిమ్మలకు సమస్యలు విన్నవిస్తున్న సాయిబాబు (ఫైల్)

## 'ఉపాధి పనులు మొదలు పెట్టండి'

**మద్దికెర, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** వ్యవసాయ పనులు ముగిసిన గ్రామాల్లో ఉపాధి పనులు వెంటనే మొదలు పెట్టాలని ఏపీవో నర్సిరెడ్డి ఆదేశించారు. సోమవారం ఉపాధి కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. కూలీలు ఎవరూ వలస వెళ్లవద్దని, తి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. సిబ్బంది రాఘవేంద్ర, సుధాకర్, షేక్షావలి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## 'ఏఎన్‌ఎంపై ఆరోపణలు అవాస్తవం'

**ఆస్పరి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** బిల్లేకల్ ఏఎన్‌ఎం వరాలమ్మపై ఏఐవైఎఫ్ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని ఆ గ్రామ టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ వెంకటేష్, మహేష్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఏఎన్‌ఎం తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని ఆమెపై గిట్టనివారు లేనిపోని ఆరోపణలు చేయడం తగదని అన్నారు. తడిగ ఈరన్న గౌడ్, తలారి హరికృష్ణ, మంజునాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పంటలకు బీమా చేసుకోవాలి

**మద్దికెర, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** మండలంలోని రైతులు పంటల బీమా చేసుకోవాలని ఏవో రవి సూచించారు. మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. హెక్టారు శనగకు రూ.420, వరి రూ.630, జొన్నకు రూ.297, ఉల్లి పంటకు రూ.1350, వేరుశనగకు రూ.480, టమోటా రూ.1500లను సచివాలయాల్లో కానీ, మీసేవా కేంద్రాల్లో ప్రీమియం చెల్లించాలని కోరారు. శనగ, జొన్న, మినుము, వేరుశనగ, ఉల్లి పంటలకు డిసెంబరు 15లోపు, వరికి డిసెంబరు 31వరకు గడువు ఉంటుందన్నారు.

## బియ్యం సక్రమంగా అందేలా చూస్తాం

**ఆలూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ షాపులకు బియ్యం సక్రమంగా అందేలా చూస్తామని సివిల్ సప్లై గోదాం ఇన్‌చార్జి బసవన్న గౌడ్ తెలిపారు. మంగళవారం తాహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. డీడీలు సకాలంలో చెల్లిస్తే లారీల్లో పంపిస్తామని అన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



- జొన్నగిరి ఎస్ఐ జయశేఖర్ గౌడ్

**తుగ్గలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని జొన్నగిరి ఎస్ఐ జయశేఖర్‌గౌడ్ సూచించారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

**ప్రశ్న:** ఫ్యాక్షన్ గ్రామాలపై ఎలాంటి నిఘా పెట్టారు.?

**జవాబు:** కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు, పికెటింగ్ ఏర్పాటు చేసి, ప్రతి వారం పల్లెనిద్ర చేపడుతున్నాం.

**ప్రశ్న:** సైబర్ నేరాలను ఎలా అరికడతారు.?

**జవాబు:** ప్రతి వారం ఒక్కో గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పేవారి మాటలు వినవద్దని, ఓటీపీలు అడిగేవారి ఫోన్ నెంబర్లను వెంటనే పోలీసులకు ఇవ్వాలని, సెల్‌ఫోన్‌కు వచ్చే అనవసరమైన లింకులు క్లిక్ చేయకూడదని సూచిస్తున్నాము.

**ప్రశ్న:** మహిళల రక్షణకు ఏ చర్యలు తీసుకున్నారు?

**జవాబు:** ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళా చట్టాలను తెలియజేస్తున్నాము. ఇతర గ్రామాలకు ఒంటరిగా వెళ్లాల్సి వస్తే..9121101133 నెంబరులో పోలీసులకు ఫోన్ చేస్తే వారిని గమ్యస్థానానికి చేరేలా చర్యలు చేపడుతున్నాము.

**ప్రశ్న:** అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు ఏమిటి.?

**జవాబు:** మట్కా, పేకాట, నాటుసారా, అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడేవారిని ముందస్తుగా గుర్తించి, కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇస్తున్నాము. యువత వీటికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నాము.

**ప్రశ్న:** రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలేమిటి?

**జవాబు:** రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతిరోజు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాము. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి, కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని సూచనలు ఇస్తున్నాము.






# మొక్కజొన్నకు కత్తెర పురుగు

- 2000 ఎకరాల్లో ఎండుతున్న పంట
- రూ. 3కోట్ల మేర పంట నష్టం
- ఆందోళనలో రైతులు

**గోనెగండ్ల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** ప్రస్తుత సీజన్‌లో సాగుచేసిన మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశించింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం, మంత్రాలయం మండలాల్లో 2000 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. గోనెగండ్ల మండలంలో బావులు, బోర్ల కింద అత్యధికంగా 1500 ఎకారల్లో ఈ పంటను సాగు చేశారు. గోనెగండ్ల మండలంలో గాజులదిన్నె, కులుమాల, హెచ్ కైరవాడి, పుట్టపాశం, వేముగోడు, తిప్పనూరు, కున్నూరు, గ్రామాల్లో అత్యధికంగా ఈ పంటను సాగుచేశారు. ఎకరం మొక్కజొన్న సాగుకు దాదాపు రూ. 20వేల నుంచి రూ. 25వేల వరకు పెట్టుబడి అవుతుంది. పంట ఆశాజనకంగా ఉన్న సమయంలో కత్తెర పురుగు పంటను ఆశించిందని రైతులు తెలుపుతున్నారు. మొక్క సుడిలో కత్తెర పురుగు చేరి సుడి మొగ్గలను కత్తిరించి వేస్తుంది. దీంతో మొక్క ఎదుగుదల ఆగిపోవడమే గాక మొక్క ఎండిపోతోంది. ఎన్ని రసాయనమందులు పిచికారి చేసినప్పటికీ పురుగు అదుపులోకి రావడంలేదని రైతులు వాపోతున్నారు. దీంతో రైతులు పంటపై ఆశను వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు మండలాలలో దాదాపు రూ. 3కోట్ల మేర పంట నష్ట వాటి నట్లు రైతులు తెలుపుతున్నారు.


పంటకు సోకిన కత్తెర పురుగు

**పురుగు తగ్గడం లేదు**

సాగుచేసిన పంటకు కత్తెర పురుగు ఆశించింది రసాయినిక మందులు వాడినా పురుగు ఉధృతి తగ్గడం లేదు. ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.
- మద్దయ్య, రైతు, వేముగోడు


మొక్కజొన్న పంట

**ముందస్తు నివారణతోనే సాధ్యం**

కత్తెర పురుగును మొదటి దశలోనే గమనించి నివారణ చర్యలు చేపట్టడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి.పురుగు సుడిలో ఉంటుంది కాబట్టి మందు ద్రావణం సుడిలోకి పడే విధంగా పిచికారి చేయాలి, స్పయినటోరం 1 మిల్లీ లీటర్ లేదా క్లోరాంత్రినప్రోల్ 0.3 మిల్లీలీటర్‌లేదా బెంజోయేట్ 0.3 గ్రాములు ఒక లీటర్ నీలిలో కలుపుకొని సుడులలో పడేవిధంగా పిచికారి చేయాలి. రెండు కిలోల ఇసుకలో 60 మిల్లీలీటర్లు క్లోరంత్రినిప్రోల్ మందును కలుపుకొని మొక్కల సుడుల్లో వేసి ఈ పురుగును అరికట్టవచ్చు.
- మహమ్మద్ ఖాద్రీ, ఏడీఏ, ఎమ్మిగనూరు

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఆశా వర్కర్లు

**కోసిగి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి రాముడు డిమాండ్ చేశారు. మంగళవారం కుటుంబ సంక్షేమ అధికారులు, యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలను వెంటనే విడుదల చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ మంగళవారం కోసిగి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆందోళనలు చేశారు. అనంతరం మంగళవారం మెడికల్ ఆఫీసర్ డా. మనోజ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ 9 నెలలు కావస్తున్నా.. ఇంత వరకు ఒప్పంద జీవోలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఆశా వర్కర్లు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే చాలా మంది ఆశా వర్కర్లను రిటైర్మెంట్ చేశారని, 60 నుంచి 62 ఏళ్లకు పెంపుదల జీవో రాకపోవడంతో నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేష్, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాళ్లు వెంకటమ్మ, సుజాత, శ్రీదేవి, బసవ లింగమ్మ, రాధమ్మ, సుజాత, భారతి, ఈరమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

## విద్యార్థులు సన్మార్గంలో నడవాలి: డీఎస్పీ


డీఎస్పీని సన్మానిస్తున్న హెచ్ఎం నాగభూషణం రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** విద్యార్థులు సన్మార్గంలో నడవాలని డీఎస్పీ ఉపేంద్రబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఉపేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న బాల్య వివాహ నిరోధక చట్టం, సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం డీఎస్పీని హెచ్ఎం నాగభూషణం రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో సీఐ సుదర్శన్ రెడ్డి, శిల్పా, సుధాకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులను సర్వనాశనం చేశారు: ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని రహదారులను సర్వనాశనం చేసిందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రోడ్లలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కర్నూలు రోడ్డులోని నాగిరెడ్డి పెట్రోల్ బంకు దగ్గర, శివసర్కిల్‌లో గుంతలు పూడ్చే పనులను మంగళవారం పూజలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుంచి కర్నూలుకు వెళ్లాలంటే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఏర్పడేదన్నారు. గంటలు తరబడి ప్రయాణిస్తే తప్ప ప్రయాణం సాగేది కాదన్నారు. నేను కూడా ఈ నాలుగు నెలలు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే సిగ్గుపడాల్సి వచ్చిందన్నారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కూడా ఇంటికి వెళ్లాలంటే ఈ రోడ్డునుంచి వెళ్లాలని, అయినా ఐదేళ్లలో గుంతలు పూడ్చలేకపోయారన్నారు. గుంతలు పూడ్చేందుకు కూటమి ప్రభుత్వం రూ. 200కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రస్తుతానికి గుంతలు పూడ్చడమే కాకుండా త్వరలో శాశ్వతంగా రోడ్డు నిర్మిస్తామన్నారు. అంతేగాక ఈ రోడ్డును నేషనల్ హైవైకి అనుసంధానం చేసి నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే టిడ్కో గృహాలు త్వరలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ రేఖాగౌడ్, బీజేపీ నాయకులు నరసింహులు, ఆర్‌అండ్‌బీ డీఈలు నాగరాజు, రవిచంద్ర, ఏఈఈలు విజయ్ నరేష్, పెట్బీ, ప్రభు, టీడీపీ నాయకులు కొండయ్య చౌదరి, ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, రామదాను గౌడ్, మహేంద్ర బాబు, వెంకటరామిరెడ్డి, ముల్లా కలీముల్లా, బడేసాబ్, రామకృష్ణనాయుడు, నవాజ్, జయన్న, నజీర్, దేవేంద్ర, ఆర్టీసీ అల్తాఫ్, పట్టా నాగరాజు, మురళీ, కొండన్న గౌడ్ పాల్గొన్నారు.


పూజ చేసి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

## ఎస్ఎస్ ట్యాంక్‌కు మైక్రోఫిల్టర్స్ ఏర్పాటు

**గోనెగండ్ల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** అలువాల ఎస్ఎస్ ట్యాంక్‌కు మంగళవారం రూ.20లక్షలతో మైక్రోఫిల్టర్స్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పూజలు చేసి తాగునీటిని గ్రామాలకు విడుదల చేశారు. దీంతో అలువాల ఎస్ఎస్ ట్యాంక్ కింద అలువాల, పెద్దమరివీడు, చిన్నమరివీడు, ధైవందిన్నె, ఏనుగబాట, గార్లదిన్నెలతో పాటు మరో మూడు గ్రామాలకు శుద్ధమైన నీరు విడుదల చేశారు. గత ఏడాదిగా ట్యాంక్‌లో ఫిల్టర్స్ చెడిపోవడంతో మంచి నీరు గ్రామాలకు విడుదల కాలేదు. దీంతో అధికారులు నివేదికలు తయారు చేసి ప్రభుత్వాన్ని పంపడంతో రూ. 32 లక్షలు విడుదల చేసింది. మైక్రోఫిల్టర్స్‌తో పాటు ఇతర పరికరాలకు, బెడ్డింగ్‌లకు నిధులను విడుదల చేశారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఫిల్టర్స్ గంటకు లక్షలీలర్ల నీటిని శుద్ధి చేయనున్నాయి.





# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**మంత్రాలయం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** 104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆ సంఘం జిల్లా నాయకులు అశోక్, వెంకటేష్ ఆరోపించారు. మంగళవారం రాష్ట్రకమిటీ పిలుపు మేరకు నిరసనలు తెలిపారు. అనంతరం మండల వైద్యాధికారి వసంతమ్మకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గతమూడు నెలలుగా జీతాలు లేక కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే పీహెచ్‌సీ కేంద్రం రూ. 50వేలు నిధులతోనే నిర్వహించేటట్లు చూడాలని కోరారు. అరబిందో యాజమాన్యం రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అక్రమంగా వసూలు చేసిన పీఎఫ్‌ను తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్‌లను స్లాబ్ అమలు చేసి కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**నందవరం:** రాష్ట్రంలో 104 ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నందవరం 104 డీఈవో వంశీ, డ్రైవర్ నాగరాజులు డిమాండ్ చేశారు. మంగళవారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డాక్టర్ శ్రీలేఖకు అందజేశారు. 104 ఉద్యోగులు 3నెలల జీతాలు వచ్చేలా చూడాలని, అలాగే అరబిందో కంపెనీ ద్వారా వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

**కోసిగి:** తమ డిమాండ్లను పరిష్కరించాలని 104 సిబ్బంది మంగళవారం కోసిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ డా.మనోజ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం 104 సిబ్బంది వెంకటేశ్, రామాంజనేయులు, సురేష్, విజయ్‌లు మాట్లాడుతూ తమకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, కుటుంబాలను పోషించడం కష్టంగా ఉందని అన్నారు. 2020 తర్వాత విధుల్లో చేరిన 104 డ్రైవర్, డీఈవోకు జీవో.7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసిన పీఎఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.



మంత్రాయలంలో వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న 104 ఉద్యోగులు


నందవరంలో..

## ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

### గ్రామసభల్లో రైతులకు న్యాయం

**తహసీల్దార్ ఆకేపోగు నిత్యానందరాజు**



**కోసిగి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** గ్రామసభల్లో రైతులకు న్యాయం చేసి భూసమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దార్ ఆకేపోగు నిత్యానందరాజు అన్నారు. మండలంలో వలసల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

ప్రశ్న: మండలంలో రీసర్వే గ్రామసభలు ఎలా జరుగుతున్నాయి..?

**జవాబు:** మండలంలో ఇప్పటి వరకు 12 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాం. గతంలో రీసర్వేలో రైతుల భూవిస్తీర్ణంలో తేడాలున్న చోట రైతుల నుంచి అర్జీలను స్వీకరించాం.

ప్ర: ఇప్పటి వరకు ఎన్నీ అర్జీలు వచ్చాయి..?

**జ:** ఇప్పటి వరకు రైతుల నుంచి 330 అర్జీలు వచ్చాయి. వాటిని త్వరలో పరిష్కరిస్తాం

ప్ర: వలసల నివారణకు చర్యలు చేపట్టారా..?

● **జ:** మండలం నుంచి వలసల నివారణ కోసం తహసీల్దార్, ఎంపీడీవో, ఈవోపీఆర్‌డీ, ఏపీవో అధికారులతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో వలసలు నివారించి, ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అయితే.. అందరికీ ఇక్కడ పనులు దొరక్కపోవడంతో కుటుంబం మొత్తం వలసలు వెళ్తున్నారు.

ప్ర:: కొత్త రేషన్‌కార్డులు ఎప్పటి నుంచి జారీ చేస్తారు?

**జ:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలైంది. ప్రభుత్వం పాలసీ ప్రకారం ఎప్పటి నుంచి ఆదేశాలు జారీ చేస్తే అప్పటి నుంచి కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తాం.

ప్ర: సాగునీటి సంఘాల ఎన్నికలు రైతుల జాబితా సిద్ధం చేశారా..?

**జ:** రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. రెవెన్యూ వ్యవసాయ అధికారులు ఇరువురు కలిసి సాగునీటి సంఘాల ఎన్నికలను నిర్వహిస్తోంది. ముఖ్యంగా రెవెన్యూ పరిధిలో సాగులో ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేశాం.

## వ్యవసాయ విద్యుత్ వేళల్లో మార్పులు

**పెద్దకడుబూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** వ్యవసాయ విద్యుత్ వేళల్లో మార్పులు ఉంటాయని విద్యుత్ శాఖ ఏఈ సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. కర్నూలు నుంచి ఎమ్మిగనూరుకు వచ్చె 132 కేవీ లైన్ కండక్టర్‌ను మార్పు చేస్తున్నట్లు తెలిపారు. దీని కారణం గా వ్యవసాయ విద్యుత్ వేళల్లో రైతులకు బుధవారం నుంచి ఉదయం 6గంటలు, రాత్రి 3గంటలు మాత్రమే ఇస్తామన్నారు. ఈ విధంగా 30 రోజులు విద్యుత్ సరఫరా జరుగుతుందని, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## నేటి నుంచి విద్యుత్ కోతలు

**ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏపీ కార్బైడ్ నుంచి గూడురుకు వస్తున్న 132కేవీ లైన్ సామర్థ్యం పెంచేందుకు మరమ్మతు పనులను చేపడుతున్నామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డీవీ నాగేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం నుంచి ఈనెల 15వ తేదీ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈవిషయాన్ని వినియోగదారులు, రైతులు గమనించాలని కోరారు.

## రాఘవరాయడికి విశేష పంచామృతాభిషేకం

**మంత్రాలయం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** వేద పండితుల మంత్రోచ్చారణాలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. మంగళవారం కార్తీక చవితి శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మఠం పండితులు బృందావనానికి సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, బెంగళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు.

# వలస బాట పట్టిన కూలీలు


గోనెగండ్ల నుంచి వలస వెళ్తున్న కూలీలు

**గోనెగండ్ల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** మండలంలోని పలు గ్రామాల నుంచి గత వారం రోజులుగా వ్యవసాయ కూలీలు వలస బాట పట్టారు. దీంతో గ్రామాల్లోని వీధులన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ప్రతి రోజు గోనెగండ్ల నుంచి రాత్రి 40 నుంచి 50 కుటుంబాలు గుంటూరు, హైదరాబాదు, రాజంపేట తదితర ప్రాంతాలకు కడుపు చేత పట్టుకోని వలసలు వెళ్తున్నారు. గత వారం రోజులుగా ప్రతి గ్రామానికి చెందిన కూలీలు వలసలు పోతున్నారు. గత రాత్రి దాదాపు 15 కుటుంబాలు గుంటూరు పత్తి పొలంలో కూలీపనులకు బయలుదేరారు. స్థానికంగా పొలం పనులు లేక పోవ డం కారణంగా వలసలు పోతున్నట్లు కూలీలు తెలుపుతున్నారు. గుంటూరు, తెలంగాణ ప్రాంతాల్లో పత్తి పొలాల్లో పనులు ఉన్నాయని అక్కడ డిసెంబరు వరకు పనులు చేసుకొని సొంత గ్రామానికి వస్తామని కూలీలు అంటున్నారు. హెచ్‌కైరవాడి, గోనెగండ్ల, కులుమాల, అగ్రహారం, బైలుప్పల, పెద్దమరివీడు, చిన్నమరివీడు, గంజహల్లి, గ్రామం నుంచి ఇప్పటి వరకు దాదాపు 500 కుటుంబాలు వలస వెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు.

## ఆలయానికి రూ.లక్ష విరాళం

**ఎమ్మిగనూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** పట్టణంలోని కోర్టు సమీనంలో వెలసిన సీతారామాంజనేయస్వామి ఆలయం పునర్నిర్మాణం కోసం కర్నూలుకు చెందిన పోలీసు కానిస్టేబుల్ శ్రీనివాసులు దంపతులు రూ. 1,01,116 ఆలయం నిర్వాహకులకు అందజేశారు. మంగళవారం ఆలయంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నరసయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. శ్రీనివాసులు దంపతులతో పాటు అన్వర్ బాషా, నరసింహులు, రంగన్నలను సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఎల్లప్ప, రామకృష్ణ, మల్లేష్, నాగన్న, బతకన్న, గిడ్డయ్య, పూజారి లక్ష్మన్న పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

**గోనెగండ్ల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** రీ సర్వే పొరపాట్లను సరిచేయడమే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ కుమారస్వామి అన్నారు. మంగళవారం పెద్దమరివీడు గ్రామంలో భూ సర్వే గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో ఈ సభకు రైతులు, ప్రజలు హాజరయ్యారు. గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదంటూ 50 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో రీ సర్వే డీటీ శిరీషా, జనార్ధన్ రావు, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

## 'జిల్లా పదో మహాసభలను జయప్రదం చేయండి'

**కోసిగి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):** మానవ హక్కుల వేదిక జిల్లా పదో మహాసభలను జయప్రదం చేయాలని మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు కే.ఉరుకుందప్ప పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కోసిగిలోని హాల్విరోడ్డులో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాలులో పదో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి మానవ హక్కుల జాతీయ, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, కృష్ణ, రాజేష్ హాజరవుతారన్నారు.

## గ్రామ సభలోనే సమస్యల పరిష్కారం

**నందవరం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి):** గ్రామ సభలోనే రైతులు ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నకొత్తిలి గ్రామంలో ఆర్ఐ జర్మియా ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. తహసీల్దారు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. డీటీ మహేష్, సర్వేయర్లు అక్బర్ బాషా, ముగతి శేఖర్, వీఆర్వోలు, నాయకులు బహ్మానందరెడ్డి, సత్యారెడ్డి పాల్గొన్నారు.